ప్రజాశక్తి

శనివారం 28 జూన్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

బడి బస్సులు భద్రమేనా ?

ఫిట్‌నెస్ లేని బస్సులు వందల్లోనే...

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణా జిల్లాలో బడి బస్సుల భద్రతపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాలలు పున:ప్రారంభమై సుమారు 20 రోజులవుతున్నా బడి బస్సులను మాత్రం పూర్తిగా సిద్ధం చేయలేదు. జిల్లాలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల బస్సులను తనిఖీ చేసి పిల్లలను చేరవేసేందుకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన రవాణా శాఖ అధికారులు ఉదాసీనంగా ఉంటున్నారు. ఆయా పాఠశాలల యాజమాన్యాలు బస్సులను రోడ్డెక్కించి విద్యార్థులను చేరవేస్తున్నాయి. అన్నీ సక్రమంగా జరిగితే బాగానే ఉంటుంది. కాకపోతే విద్యార్థులను పాఠశాలలకు తరలించే క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాల్సిన అవసరం జిల్లా ఉన్నతాధికారులపై ఉంటుంది. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు ఆదాయ మార్గాలపై పెట్టిన దష్టి, విద్యార్థుల భద్రతపై పెట్టడం లేదనే విమర్శలున్నాయి. కష్ణాజిల్లాలో అధిక సంఖ్యలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలున్నాయి. వీటి పరిధిలో మొత్తం1009 బస్సులున్నాయి. అయితే వీటిలో ఇప్పటి వరకు రవాణా శాఖాధికారులు తనిఖీ చేసి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ మంజూరు చేసినవి 736 మాత్రమే. ఇంకా 273 బస్సులకు అధికారులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ మంజూరు చేయలేదు. పాఠశాలల యాజమాన్యాలు కూడా అందుకు సంసిద్ధంగా ఉన్నట్లు కనిపించడంలేదు. రవాణా శాఖ అధికారులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వకుండానే ఆయా పాఠశాలల యాజమాన్యాల వారు ఆ బస్సుల్లో విద్యార్థులను పాఠశాలలకు చేరవేస్తున్నాయి. ఇలా నిర్లక్ష్యంగా బస్సులను రోడ్డెక్కించిన యాజమాన్యాలు... ఏదైనా ప్రమాదం జరిగి విద్యార్థులకు నష్టం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారభానికి ముందే రవాణా శాఖ అధికారులతో తనిఖీలు చేయించుకుని ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకుని విద్యార్థులను చేరవేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల ప్రకారం ప్రక్రియ పూర్తి అవ్వాల్సి ఉంది. అయితే ఇంకా చాలా పాఠశాలల యాజమాన్యాలు ఫిట్‌నెస్ చేయించుకోవడానికి ముందుకు రావడం లేదు. ఇదిలా ఉండగా చాలా (మిగతా 2లో)

ప్రభుత్వ విద్య కనుమరుగు ?

- విలీనంతో 9 పాఠశాలలు మూత
- 700 మంది విద్యకు దూరం
- తగ్గుతున్న పాఠశాలలు
- పెరుగుతున్న డ్రాపవుట్లు



ప్రజాశక్తి - వీరులపాడు : ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. ప్రభుత్వ పాఠశాలల కుదింపుతో పిల్లలు విద్యకు దూరమవుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండలంలో 10 మండల ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలకుగాను తొమ్మిది పాఠశాలలు కనుమరుగయ్యాయి. మండలంలోని నరసరావుపాలెం, పొన్నవరం, తాటిగుమ్మి, దాచవరం, వి అన్నవరం, చౌటపల్లి, చెన్నారావుపాలెం, రంగాపురం, పెద్దాపురం గ్రామాల్లోని ప్రాథమికోన్నత పాఠశాలలు మూతపడ్డాయి. ఆయా పాఠశాలలను సమీపంలో ఉన్న పాఠశాలల్లో విలీనం చేశారు. దీంతో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోంది. అంతేగాక 2024- 25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ పి వన్, పి 2, పి 3 కేంద్రాల్లో ఒక్క విద్యార్థి కూడా నమోదైన పరిస్థితి లేదు. అంతేగాక ఒకటి నుండి పదో తరగతి వరకు మొత్తం విద్యార్థులు 62 మంది డ్రాపవుట్స్‌గా మిగిలిపోయారు. గత విద్యా సంవత్సరంలో జయంతి ఎంపిపి (బిసి ప్రాంతం) పాఠశాలలో 15 మంది విద్యార్థులు, జుజ్జూరు బిసి ప్రాంతంలో 26 మంది, పెద్దాపురం బిసి ప్రాంతంలో 22 మంది, జుజ్జూరు హెచ్‌డబ్ల్యుఎస్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో 39 మంది, పెద్దాపురం ఎంపిపి పాఠశాలలో 16 మంది, ఎల్లంకి ఎంపిపి పాఠశాలలో 61 మంది, జుజ్జూరు ఎస్‌పి ప్రాంతంలో నలుగురు, ఉర్దూ పాఠశాలలో 18 మంది, ఎల్లంకి ఉర్దూ పాఠశాలలో ఏడుగురు, జయంతి ఎంపిపి పాఠశాలలో ఆరుగురు, చెన్నారావుపాలెం ఎంపిపి పాఠశాలలో 37 మంది, చౌటపల్లి ఎంపిపి పాఠశాలలో 85 మంది, జగన్నాధపురం జమ్మవరం ఎంపిపి పాఠశాలలో 55 మంది, అల్లూరు మెయిన్ ఎంపిపి పాఠశాలలో 9 మంది, నందలూరు ఎంపిపి పాఠశాలలో 31 మంది, తాటిగుమ్మి ఎంపిపి పాఠశాలలో 10 మంది, తిమ్మాపురం ఎంపిపి పాఠశాలలో 10 మంది, దొడ్డ దేవరపాడు ఎంపిపి పాఠశాలలో 18 మంది, అల్లూరు బిసి ప్రాంతంలోని ఎంపిపి పాఠశాలలో 42 మంది, అల్లూరి హెచ్‌డబ్ల్యు పాఠశాలలో 44 మంది, చౌటపల్లి హెచ్‌డబ్ల్యు పాఠశాలలో 21 మంది, జుజ్జూరు మెయిన్ పాఠశాలలో 64 మంది, దొడ్డదేవరపాడు ఎస్‌సి పాఠశాలలో 30 మంది, వీరులపాడు మెయిన్ పాఠశాలలో 72 మంది, జయంతి ఎస్‌సి ప్రాంతంలోని పాఠశాలలో 52 మంది, కొణతాలపల్లి ఎస్‌సి ప్రాంత (మిగతా 2లో)

విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లపై నిలదీయండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లపై ఇంటింటికి వచ్చే ప్రజాప్రతినిధులను, కూటమి నేతలను నిలదీయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్లకు, విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం చేపట్టిన పోరుబాటలో భాగంగా శుక్రవారం విజయవాడ రాజరాజేశ్వరి పేటలో పాదయాత్ర నిర్వహించారు. 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేటలో బాబురావు, సిపిఎం నేతలు పర్యటించారు. పెరిగిన విద్యుత్ బిల్లులపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులంతా రోజంతా పనుల్లోకి వెళుతున్నా, నివాసంలో లేకపోయినా వందల రూపాయలు బిల్లులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్ల ప్రమాదం గురించి సిపిఎం నేతలు.. ప్రజలకు వివరంగా తెలియజేశారు. సంక్షేమ పథకాల అమలు, ఇతర ప్రజా సమస్యల గురించి నేతలకు ప్రజలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ కూటమి పాలన సంవత్సర కాలంలో తమ ఘనత గురించి చెప్పుకోవడానికి జులై ఒకటో తేదీ నుండి ఇంటింటికీ వచ్చే ప్రజాప్రతినిధులను, కూటమి నేతలను... విద్యుత్ ఛార్జీలపై నిలదీయాలన్నారు. బాదుడు ఆపుతామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం... అదే బాదుడుతో ప్రజలను పీల్చిపిప్పి చేస్తోందన్నారు. విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా జూలై 4న విజయవాడలోని సిపిడిసిఎల్ కార్యాలయం వద్ద సిపిఎం చేపట్టిన మహాధర్నాలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈపర్యటనలో బి.సైదులమ్మ అనే వృద్ధురాలికి విద్యుత్ బిల్లు రూ.609, అదనపు సర్దుబాటు ఛార్జీలు రూ.357 మొత్తం కలిపి రూ.966 మేర బిల్లు వచ్చిన విషయాన్ని నేతలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు బి.రమణరావు, టి శ్రీనివాస్, ఎంవి రమణ పాల్గొన్నారు.

ఎఇకి వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నేతలు, ప్రజలు

స్మార్ట్ మీటర్లు తొలగించాలని ఆందోళన

విజయవాడ అయోధ్య నగర్ రామలింగేశ్వరపేటలో ప్రజల కళ్లుగప్పి అదానీ కంపెనీ సిబ్బంది కొన్ని ఇళ్లకు స్మార్ట్ మీటర్ల బిగించారు. విషయం తెలుసుకొని తదుపరి ఇళ్లకు బిగించకుండా స్థానికులు అడ్డుకున్నారు. వారికి సిపిఎం నేతలు, కార్యకర్తలు మద్దతు తెలిపారు. అంతేగాక తమ ఇళ్లకు పెట్టిన స్మార్ట్ మీటర్లను తొలగించాలని సత్యనారాయణపురం విద్యుత్ కార్యాలయం వద్ద అయోధ్య నగర్ వాసులు ఆందోళన చేశారు. అనంతరం ఏఈకి వినతి పత్రం సమర్పించారు.

సైనేడ్ హత్య కేసుల్లో ఇద్దరికి జీవిత ఖైదు

ప్రజాశక్తి-విజయవాడ

సైనేడ్ ఉపయోగించి పది హత్యలు చేసిన ఏలూరుకు చెందిన వెల్లంకి సింహాద్రికి, విజయవాడకు చెందిన షేక్ అమీనుల్లా బాబు అలియాస్ బాబుకు జీవిత ఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. విజయవాడ ఏడో అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బండెల అబ్రహం శుక్రవారం తన తీర్పును వెల్లడించారు. నేరస్తులకు జీవిత ఖైదుతో పాటు రూ.25 వేల చొప్పున జరిమానా విధించారు. 2019లో ఏలూరులో కాటి నాగరాజు అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మరణించాడు. అప్పట్లో ఈ ఘటనపై 174 సిఆర్‌పిసి కింద అనుమానాస్పద మృతి కేసును పోలీసులు నమోదు చేశారు. దీనిపై అప్పటి ఏలూరు డిఎస్‌పి దిలీప్ కిరణ్, ఏలూరు రూరల్ సిఐ అనుసూరి శ్రీనివాసరావు తమ సిబ్బందితో దర్యాప్తు చేశారు. దర్యాప్తులో అధికారులు అనుమానితులైన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించారు. నాగరాజుది అనుమానాస్పద మృతి కాదని, సైనేడ్ ఉపయోగించి హత్య చేశారని గుర్తించారు. దీంతోపాటు విజయవాడ అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న కష్ణాజిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామమానికి చెందిన గండికోట భాస్కర్ రావును కూడా వెల్లంకి సింహాద్రి, అమీనుల్లా బాబు సైనేడ్ ఉపయోగించి హత్య చేశారని తెలుసుకున్న భాస్కర్ రావు భార్య పద్మావతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై అప్పటి అజిత్‌సింగ్ నగర్ సిఐ ఎస్‌వివి లక్ష్మీనారాయణ క్రైమ్ నెం 379/2019 అండర్ సెక్షన్ 302, 392 ఐపిసిగా కేసు నమోదు చేసి నిందితులను పిటి వారెంట్‌పై కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసు విచారణలో హతుడు భాస్కరరావు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పరిచయమైన ఏలూరుకు చెందిన వెల్లంకి సింహాద్రి అలియాస్ శివ, విజయవాడకు చెందిన షేక్ అమీనుల్లా బాబు అలియాస్ బాబు అలియాస్ శంకర్‌లతో ఎక్కువ (మిగతా 2లో)

అనిల్ న్యూరో & ట్రామా సెంటర్
FIRST ... BEST ... ALWAYS ...
చుట్టుగుంట సిగ్నల్ దగ్గర, ఏలూరురోడ్, విజయవాడ-2
0866 243 5777 , 98855 85777
ప్రజాశ్రేయస్సు కొరకు జారీచేయబడినది :
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు రీఎంబర్స్‌మెంట్ (CGHS, ESI, FCI, Railway) మరియు అన్ని ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలతో క్యాష్‌లెస్ సదుపాయం కలదు
754 108 108 4

మొదటిపేజీ తరువాయి

బడి బస్సులు భద్రమేనా?

విద్యాసంస్థల యజమాన్యాలు రవాణా శాఖ నిబంధనలు పాటించకుండా బస్సులను నడిపిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బస్సు సీట్లకు మించి విద్యార్థులను ఎక్కిస్తున్నరన్నా విమర్శలు లేకపోలేదు. అలాగే కొన్ని పాఠశాలలు కాలం తీరిన బస్సులకు మెరుగులుదిద్ది దర్జాగా తిప్పుతున్నారన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బడి బస్సుల ప్రమాణాలపై ప్రతి ఏడాదిలాగానే ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని పాఠశాలల యాజమాన్యాలు సరిగా లేని బస్సులకు చిన్న చిన్న మరమ్మతులు చేసి రంగులు వేసి తాత్కాలిక ఏర్పాట్లు చేసి ఫిట్‌నెస్ పరీక్షలకు పంపుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సైనేడ్ హత్య కేసుల్లో ఇద్దరికి జీవిత ఖైదు

లావాదేవీలు జరిపేవాడు. ఈ క్రమంలో వారు భాస్కరరావుకు తెలియకుండా ప్రసాదంలో సైనేడ్ కలిపి అతడిని హత్య చేశారు. వీరు నాగరాజు, భాస్కరరావుతోపాటు మొత్తం 10 మందిని ఇదే విధంగా హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు వెల్లంకి సింహాద్రి, షేక్ అమీనుల్లా బాబులపై నేరం రుజువు కావడంతో విజయవాడ ఏడో అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బందెల అబ్రహం జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు. అంతేకాకుండా ఒక్కొక్కరికి రూ.25 వేల జరిమానా విధించారు. భాస్కరరావు హత్య కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై.జేమ్స్, సిఎంఎస్ సిఐ జగదీశ్వర్ రావు, ప్రస్తుత అజిత్‌సింగ్ నగర్ సిఐ బి.హెచ్.వెంకటేశ్వరరావు, సిఎంఎస్ ఎఎస్ఐ ఎం.కోటిరెడ్డి పర్యవేక్షణలో 11 మంది సాక్షులను విచారించారు.

ప్రభుత్వ విద్య కనుమరుగు?

పాఠశాలలో 31 మంది, రంగాపురం పాఠశాలలో 25 మంది, చెన్నారావుపాలెం పాఠశాలలో 57 మంది, దాచవరం పాఠశాలలో 50 మంది, నరసింహారావు పాలెం పాఠశాలలో 82 మంది, పొన్నవరం పాఠశాలలో 73 మంది, తాటిగుమ్మి పాఠశాలలో 76 మంది, వి అన్నవరం పాఠశాలలో 69 మంది, వీరులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 135 మంది, అల్లూరు జడ్‌పి పాఠశాలలో 383 మంది, ధర్మవరం జడ్‌పి పాఠశాలలో 126 మంది, జయంతి జడ్‌పి పాఠశాలలో 178, జుజ్జూరు జడ్‌పి పాఠశాలలో 310 మంది, ఎల్లంకి జడ్‌పి పాఠశాలలలో 155 మంది విద్యార్థులు నమోదయ్యారు. మొత్తం 43 ఎంపిపి, ఆరు జడ్‌పి పాఠశాలల్లో 2,740 మంది విద్యార్థులు నమోదయ్యారు. అయితే ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు 2074కు తగ్గిపోయింది. అంటే గత సంవత్సరం కంటే 700 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు రావడంలేదని విద్యాశాఖ అధికారులు నమోదు చేసిన వివరాలను గమనిస్తే తెలుస్తోంది. వీరంతా ప్రైవేటు పాఠశాలలకు వెళ్లడంగానీ, బడిమానివేయడంగానీ జరిగి ఉండొచ్చని అంచనా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల విధానాల కారణంగా ఎస్‌సి, బిసి, మైనారిటీ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అలాగే గత సంవత్సరం 43 మండల పరిషత్ పాఠశాలలు, ఆరు జిల్లా పరిషత్ పాఠశాలల్లో 106 మంది ఉపాధ్యాయులు పనిచేయగా, ప్రస్తుత విద్యా సంవత్సరంలో వారి సంఖ్య 86కి పడిపోయినట్లు సమాచారం. ఓపక్క ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని ఊదరగొడుతున్న ప్రభుత్వం....మరోపక్క వాటిని మూసివేసే దిశగా చర్యలు తీసుకుంటోందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోపాటు విద్యార్థి సంఘాల నాయకులు వాపోతున్నారు. ప్రచార ఆర్భాటం తప్ప ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి వారిని ఉత్తమంగా తీర్చిదిద్దే ఉద్దేశం ప్రభుత్వానికి లేకుండా పోయిందని మండిపడుతున్నారు.

పోరాట ఫలితంగా నిలిచిన జుజ్జూరు మెయిన్ పాఠశాల

విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఎస్ఎఫ్ఐ పోరాటం, అప్పటి శాసన మండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు కృషి ఫలితంగా జుజ్జూరు మెయిన్ పాఠశాల మూతపడలేదని ఎస్ఎఫ్ఐ నాయకులు గోపి తెలిపారు. వేరే పాఠశాలలో విలీనం చేయకుండా అడ్డుకోగలిగారన్నారు. ఈ పాఠశాలలో ప్రస్తుతం 74 మంది విద్యార్థులు చేరి విద్యనభ్యసిస్తున్నారని, వీరిలో ఎక్కువమంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ సామాజిక వర్గాలకు చెందిన వారే ఉన్నారని తెలిపారు.

విద్యార్థుల సంఖ్య పెరుగుదలకు కృషి :ఎంఇఇ కెనడీ

ప్రభుత్వ పాఠశాలల తగ్గుదలపై మండల విద్యాశాఖాధి కెనడీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా సామాన్య విద్యార్థులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపేందుకు ఇష్టపడడంలేదన్నారు. ముఖ్యంగా బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలవైపు తల్లిదండ్రులు రాలేకపోతున్నారని చెప్పారు. జూలై ఒకటో తేదీ నాటికి గతం కంటే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు.

CHANGE OF NAME

I, KALAPALA VIDHITHA (Old Name), D/o. Kalapala Ramu, Resident of D.No.11-270, Hrudayanagar Colony, Beside Elementary School, Nunna, Vijayawada Rural Mandal, NTR District, AP, I have changed my name as **KALAPALA DIMPLE (New Name).** Hereafter my name is known as **KALAPALA DIMPLE (New Name,** D/o. Kalapala Ramu.

మహారాజశ్రీ గన్నవరం సీనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
E.P. No. 19/2019 O.S. No. 157/2013

Between :
Thumati Stalin Babu,
S/o (late) Bikshalu, Kolavennu (V), Kankipadu (M), Krishna Dist. .. D.Hr.
And
Jonnala Sambi Reddy, S/o Venkata Reddy, D.No. 4-18/2, Telaprolu (V), Unguturu (M), Krishana Dist. ... J.Dr.

పై నెంబరు గల దావా వాది మీపై మీ పొలంను అమ్మకము (ఆక్షన్) నిమిత్తం పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు ఆక్షన్ నిమిత్తం యెట్టి అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనే నిమిత్తం ది. 28-7-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

విజయవాడ
తేది:25-6-2025

ఇట్లు
పాల్ పైడిముక్కల,
ఎం.కిషోర్,
కె.ఎన్.రాజు,
ఎస్‌కె.అహ్మద్,
పి.కల్పన,
న్యాయవాదులు,
గాంధీనగర్, విజయవాడ.
సెల్ : 99890 85279

మహారాజశ్రీ నూజివీడు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
O.S. No. 24/2020

Between :
చమళ్ళపూడి శ్రీనివాసరావు, తండ్రి: రంగారావు, డోర్ నెం. 64-6-22, వల్లూరు వెంకటరత్నం వీధి, పటమట లంక, విజయవాడ-10 ... ప్లెయింటిఫ్
అండ్
1) పోతూరి వసంతలక్ష్మి,
భర్త : (లేటు) నాగరాజకుమార్
2) పోతూరి హర్షవర్ధన్
తండ్రి : (లేటు) నాగరాజకుమార్
1 మరియు 2 వారలు డోర్ నెం. 29-12-34, గవర్నరుపేట, విజయవాడ-2
... డిఫెండెంట్స్ 1 అండ్ 2

పై నెంబరు గల దావాను వాది మీపై దావా షెడ్యూలు ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయు నిమిత్తం పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకునే నిమిత్తం ది. 07-07-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, లేక న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

విజయవాడ.
తేది:25-6-2025

ఇట్లు
పాల్ పైడిముక్కల,
యస్. సత్యేంద్రకుమార్,
ఎం.కిషోర్,
కె.ఎన్.రాజు,
ఎస్‌కె.అహ్మద్,
పి.కల్పన,
న్యాయవాదులు,
గాంధీనగర్, విజయవాడ.
సెల్ : 99890 85279

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
ఎనికేపాడు బ్రాంచి - 32980
డి.నెం. 13-41/1, శ్రీ విజ్ఞాన విహార స్కూల్ రోడ్డు, ఎనికేపాడు, విజయవాడ - 521108

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
SCHEDULE 6 (RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎనికేపాడు బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : శ్రీ ఆలపాటి శ్రీనివాసరావు మరియు శ్రీమతి నర్రా స్రవంతి** ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-2, రెండవ అంతస్తు, హర్షిత ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, ఆర్.ఎస్.నెం. 119/2బి, సమీప డి.నెం. 1-17, నిడమానూరు, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521104 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 19,57,199.37/- (అక్షరాలా పందొమ్మిది లక్షల యాభై ఏడు వేల నూట తొంభై తొమ్మిది రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి వడ్డీతోపాటు 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 03-04-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము **తేది. 23-06-2025** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 19,57,199.37/- (అక్షరాలా పందొమ్మిది లక్షల యాభై ఏడు వేల నూట తొంభై తొమ్మిది రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

శ్రీ ఆలపాటి శ్రీనివాసరావు మరియు శ్రీమతి నర్రా స్రవంతి గార్ల పేరిట ఆంధ్రప్రదేశ్-521104, ఎన్‌టిఆర్ జిల్లా, నిడమానూరు - 521104, ఆర్.ఎస్.నెం. 119/2బి, సమీప డి.నెం. 1-17, నిడమానూరు గ్రామం వద్ద మొత్తం 238.1 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి నందు నిర్మించిన హర్షిత ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ నందు అవిభక్త, పేర్కొనబడని మరియు విడదీయలేని ఆస్తి 26.45 చ॥గ॥లు లేదా 22.11 చ॥మీటర్ల విస్తీర్ణంలోని ఆస్తితో పాటు అందలి నిర్మించిన అపార్ట్‌మెంట్ నందు ప్లింత్ ఏరియా 870.0 చ॥అ॥లు మరియు కామన్ ఏరియా 50.0 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లు విస్తీర్ణంతో రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-2కి చెందిన రెసిడెన్షియల్ ఫ్లాట్ మరియు దానికి చెందిన అన్ని కామన్ సౌలభ్య హక్కులు మరియు సౌకర్యాలతో సహా. **అపార్ట్‌మెంట్‌కి హద్దులు : తూర్పు** : 20.0 అ॥ వెడల్పు పంచాయితీ బజారు, **దక్షిణం** : 20.0 అ॥ వెడల్పు పంచాయితీ బజారు, **పడమర** : బండి వెంకట రత్నం మొ॥ వారి భూమి, **ఉత్తరం** : నాగభైరవ కోటి సూర్యప్రకాశరావు గారి ఆస్తి, **ఫ్లాట్‌కి చెందిన హద్దులు : తూర్పు** : శూన్యాకాశము, **దక్షిణం** : శూన్యాకాశము, **పడమర** : మెట్లు, కామన్ కారిడార్, లిఫ్ట్, **ఉత్తరం** : శూన్యాకాశము.

తేది : 23-06-2025
స్థలం : ఎనికేపాడు, విజయవాడ
సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

इंडियन बैंक | Indian Bank | इलाहाबाद ALLAHABAD
ఇండియన్ బ్యాంక్
మొఘల్‌రాజపురం బ్రాంచి
డి.నెం. 40-9-32, ఆచార్య రంగా నగర్, నలంద విద్యానికేతన్ ఎదురు, బెంజిసర్కిల్ దగ్గర, విజయవాడ-520010

ఆభరణాల వేలం ప్రకటన

మా బ్యాంక్ వద్ద తాకట్టు పెట్టిన ఆభరణాలను విడిపించుకొనలేదు / ఋణగ్రహీతకు ముందస్తు సమాచారం పంపినప్పటికీ చెల్లించలేదు. అందువలన, **ఇండియన్ బ్యాంక్, మొఘల్‌రాజపురం బ్రాంచి వద్ద 15-07-2025న సా॥. 3.00 గం.లకు** తాకట్టు పెట్టిన ఆభరణాలు ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా ప్రాతిపదికన వేలం వేయబడును.

రుణగ్రహీత పేరు : శ్రీమతి కర్నాటి వెంకట రమణ

క్ర. సం.	రుణ ఖాతా నం.	ఆభరణము	అడ్వాన్స్ తేది	బకాయి మొత్తం	స్థూల బరువు (గ్రాములలో)
1	7609278852	నెక్లెస్	20-09-2023	RS. 2,28,638/-	50.00
2	7609232657	నెక్లెస్	20-09-2023	RS. 2,42,220/-	52.90

రుణగ్రహీత పేరు : శ్రీ కర్నాటి ఫణీంద్రకుమార్

క్ర. సం.	రుణ ఖాతా నం.	ఆభరణము	అడ్వాన్స్ తేది	బకాయి మొత్తం	స్థూల బరువు (గ్రాములలో)
1	7620335567	జడబిళ్ళ	04-10-2023	RS. 3,97,809/-	114.30
2	7643888222	జడబిళ్ళ	04-11-2023	RS. 5,06,589/-	110.60

రుణగ్రహీత పేరు : శ్రీమతి కర్నాటి రమాదేవి

క్ర. సం.	రుణ ఖాతా నం.	ఆభరణము	అడ్వాన్స్ తేది	బకాయి మొత్తం	స్థూల బరువు (గ్రాములలో)
1	7751830367	జడబిళ్ళలు	04-04-2024	RS. 4,29,670/-	87.40
2	7751841358	జడబిళ్ళలు	04-11-2023	RS. 3,47,042/-	70.00
3	7762011175	హారం	22-04-2024	RS. 5,37,111/-	110.40
4	7751837590	జడబిళ్ళలు	04-04-2024	RS. 1,69,665/-	110.60

పైన తెలిపిన వ్యక్తి ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి **15 రోజులలోగా** మొత్తాన్ని తిరిగి చెల్లించాలి. లేనిచో బ్యాంక్ ఆభరణాలను వేలం వేస్తుంది మరియు రుణం, దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చుల కొరకు మొత్తాన్ని వినియోగిస్తుంది.

వేలం నిబంధనలు : 1) ఆభరణాల నాణ్యత కొరకు బ్యాంక్ బాధ్యత వహించదు. ఆభరణాలు ఉన్నవి ఉన్నట్లుగా వేలం వేయబడతాయి. ఆభరణాలను తాకట్టు పెట్టినవారు మరియు గెలిచినవారు పై దానికి బాధ్యులవుతారు. **2)** ఏ కారణాలు తెలుపకుండా వేలం దరఖాస్తును తిరస్కరించుటకు హక్కు బ్యాంక్‌కు కలదు. **3)** వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వ్యక్తులు తెలిపిన టైమ్ షెడ్యూల్ ప్రకారం వేలం తేదీన ఒక ఫోటోగ్రాఫ్ మరియు చెల్లుబాటగు ఫోటో గుర్తింపు రుజువు మరియు చిరునామా రుజువుతో పాటు చెల్లబాటగు పాన్‌కార్డు తీసుకురావాలి. **4)** వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు **15-07-2025న మ. 2.00 గం.లోగా** వాపసు చేయబడే డిపాజిట్ **రూ. 5000/-** చెల్లించి రశీదు పొందాలి. **వేలం అదే రోజున సా. 3.00 గం.కు ఇండియన్ బ్యాంక్, మొఘల్‌రాజపురం బ్రాంచి వద్ద జరుగుతుంది.**

తేది : 27-06-2025
ప్రదేశం : విజయవాడ
సం/- బ్రాంచి మేనేజర్
ఇండియన్ బ్యాంక్.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, **2002** ప్రకారం **పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పోరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది,** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా ది. **30-07-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

ఇ-వేలం తేది & సమయం : 30-07-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ శ్రీ విజయ భార్గవి ఎంటర్‌ప్రైజెస్, డి.నెం. 50-6-4, గాంధీబొమ్మ ఏరియా, గుణదల, విజయవాడ, ఎపి-520011. **2) శ్రీమతి భీమిశెట్టి సునీత** (మేనేజింగ్ పార్టనర్), భర్త : తిరుమలశెట్టి వెంకట రవి కుమార్, డి.నెం. 7-7-161, మేదర బస్తీ, కొత్తగూడెం పోస్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - 507101. **3) శ్రీ చిట్టూరి బుజ్జిబాబు** (పార్టనర్), ప్లాట్ నెం. 162, ఇసి నగర్, చర్లపల్లి, హైదరాబాద్. **4) శ్రీమతి పాలడుగుల కృష్ణకుమారి** (పార్టనర్), భర్త : పుల్లారావు, డి.నెం. 7-7-174/1, మేదర బస్తీ, కొత్తగూడెం పోస్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - 507101. **5) శ్రీ సపవత్ రంజిత్‌సింగ్ నాయక్** (పార్టనర్) డి.నెం. 21-9-3-25సి/2, పసుపుతోట, మధురానగర్, విజయవాడ - 520011. **6) శ్రీ సింగంశెట్టి కమలాదేవి** (పార్టనర్) డి.నెం. 11-39, పాతపేట, నూజివీడు, కృష్ణా జిల్లా - 521201. **7) శ్రీ పాలడుగుల పుల్లారావు,** డి.నెం. 7-7-174/1, మేదర బస్తీ, కొత్తగూడెం పోస్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - 507101.

బకాయి మొత్తం : ది. 01-07-2020 నాటికి రూ. 81,50,353/- (అక్షరాలా ఎనభై ఒక్క లక్ష యాభై వేల మూడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

విక్రయించాల్సిన స్థిరమైన సురక్షితమైన ఆస్తుల వివరాలు :
శ్రీ పాలడుగుల పుల్లారావు, తండ్రి : సూరయ్య గారి పేరిట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం టౌన్, మేదర బస్తీ, పాత డి.నెం. 7-7-174, డి.నెం. 7-7-174/1 వద్ద 360.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ భూమి & బిల్డింగ్. **ఆస్తికి హద్దులు : తూర్పు** : సింగంశెట్టి జ్యోతి గారి ఆస్తి, **పడమర** : ఇంటర్నల్ రోడ్డు, **ఉత్తరం** : ఇంటర్నల్ రోడ్డు, **దక్షిణం** : విక్రేతలకు చెందిన స్థలము. (వీరగౌని భాగ్యలక్ష్మి మరియు ఇతరులు) (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 2051/1999, తేది : 23-08-1999, కొత్తగూడెం ఎస్.ఆర్.ఓ.) గూగుల్ కోఆర్డినేట్స్ : 17.556527, 80.611431

రిజర్వు ధర : రూ. 83,00,000/- ధరావత్తు : రూ. 8,30,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 83,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID: arb.vijayawada@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

తేది : 18-06-2025
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి,
అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలకు ఐఎస్ఒ గుర్తింపు

ప్రజాశక్తి-ఉంగుటూరు : విద్యార్థుల అవసరాలకు తగినట్లుగా విద్యను అందించడం వలనే తమ కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు లభించిందని ఉషా రామ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం అన్నారు. మండలంలోని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలకు శుక్రవారం ఐఎస్ఓ ప్రతినిధి హరగోపాల్ అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ (ఐఎస్ఓ) నుంచి తమ కళాశాను గుర్తిస్తున్నట్లు గా సర్టిఫికెట్ ను చైర్మన్ సుంకరరాంబ్రహ్మంకు అందజేశారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ అత్యాధునిక ప్రయోగశాలలు, సాంకేతిక విద్యాబోధన మొదలగు అంశాలను పరిశీలించి ఈ సర్టిఫికెట్ ను అందజేస్తున్నామని అన్నారు. చైర్మన్ రాంబ్రహ్మం మాట్లాడుతూ ఈ సర్టిఫికేషన్ విద్యాసంస్థల నాణ్యత ప్రమాణాల గుర్తింపుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇది విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలతో సమానంగా ఉండటానికి, సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి వి కె ఎస్ వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సిలకు లోకేష్ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : కారంచేడు ఎస్సీల ఊచకోతకు కారణమైన దగ్గుపాటి చెంచురామయ్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆదర్శమంటూ నారా లోకేష్ చెప్పడం పట్ల మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో పాటు ఆయన ఎస్సీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం అవనిగడ్డలో విలేకరులతో మాట్లాడుతూ 1985 జూలై 17న కారంచేడులో ఆరుగురు ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారి ప్రాణాలు తీసి పదుల సంఖ్యలో మాదిగలను తీవ్ర రక్తగాయాలు చేసి నాటినుండి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా నరరూప రాక్షసుడిగా పేరు గడించిన వ్యక్తి దగ్గుపాటి చెంచు రామయ్య అని అన్నారు. ఆయన విగ్రహాన్ని విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ ఒక విద్యాలయంలో ఆవిష్కరణ చేయడంపై విమర్శించారు. ఎస్సీలను ఊచ కోత కోసిన వాళ్లను విగ్రహాల్లో గౌరవించడం ఎంతవరకు సమంజసమో చెప్పాలన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989 యాక్ట్ దేశమంతా అమల్లోకి రావడానికి ఈ సంఘటన కారణమని, ఆ సంఘటనకు కారణమైన వ్యక్తిని గౌరవించడం సమాజానికి ఏం సందేశం అవుతుందో ఆలోచించాలన్నారు.

ఎల్ఐసి యూనియన్ ప్లాటినం జూబ్లీ లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : బీమా రంగంలో అతి పురాతన మైన, పెద్ద ట్రేడ్ యూనియన్ గా వున్న అల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జూలై ఒకటో తారీకు, 2025 నాటికి ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా శుక్రవారం యూనియన్ ప్లాటినం జూబ్లీ లోగో ను ఆవిష్కరించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ అధ్యక్షతన మచిలీపట్నం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు యూనియన్ నాయకులు మాట్లాడారు. దేశ వ్యాప్తంగా యూనియన్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఏడాది పొడవున మచిలీపట్నం డివిజన్ వ్యాప్తంగా అనేక ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఉద్యగుల హక్కుల కోసమే కాక సామాజిక భాద్యత గల ఉద్యోగ సంఘం గా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్

గత 75 సంవత్సరాల నుండి ప్రజానీకంతో మమేకం అయి పనిచేస్తోందని పేర్కొన్నారు. బీమా రంగ జాతీయకరణ ప్రధాన డిమాండ్ గా ప్రారంభం అయిన యూనియన్ ప్రస్థానం భారత దేశ బీమా రంగాన్ని జాతీయం చేసేలా పోరాటం చేసిందని,ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు జె. సుధాకర్, డి. వాసు, ఎల్. రాజశేఖర్, ఏ. శ్రీనివాస రావు, వై. స్వామినాధ్, ఎస్. వి. రత్నా రావు, బీ. హెచ్.మాధుర్,పి. నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-ఘంటసాల : ఆపదలో ఉన్న నిరుపేదలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని తహసీల్దార్ బి. విజయ ప్రసాద్ అన్నారు. ఘంటసాల మండలం దాలిపర్రు ఎస్సీకాలనీకి చెందిన తూము ప్రసాద్ - బేబీషాలిని దంపతులకు చెందిన తాటాకు ఇల్లు గత బుధవారం కురిసిన వర్షానికి, గాలులకు కుప్ప కూలిపోవడంతో సర్వం కోల్పోయారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖ వారి సహకారంతో ఘంటసాల మండల సబ్ బ్రాంచ్ ద్వారా బాధితులకు వంట సామాగ్రి, టార్పాలిన్ అందించగా, తహసీల్దార్

సామాగ్రి అందిస్తున్న దృశ్యం

విజయ ప్రసాద్ సహకారంతో నిత్యావసర వస్తువులు, బియ్యంను సర్పంచ్ డోకిపర్తి శాంత కుమారి, తహసీల్దార్ విజయ ప్రసాద్ చేతుల మీదగా గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఘంటసాల బ్రాంచ్ ప్రతినిధులు కొండపల్లి పిచ్చేశ్వరరావు. కె.సాల్మన్ రాజు, వీఆర్వో వీర్ల నాగేశ్వరరావు, వీఆర్ లు ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.

రామరాజుపాలెం ఛానెల్‌కు నీరు విడుదల

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం నిడుమోలు లాకుల వద్ద శుక్రవారం రామరాజుపాలెం ఛానెల్‌కు పెడన ఎమ్మెల్యే కాగిత కష్ణప్రసాద్ నీటిని విడుదల చేసారు.ఈ సందర్భంగా ఖరీఫ్ సీజన్ కు రైతులు సన్నద్ధమవుతున్నారని, సాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీసీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు,డీసీ చైర్మన్ పోతన స్వామి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, కాసగాని శ్రీను, గోపి నాగబాబు,దాసరి ఉమా సాయిరాం, శయన సోమయ్య పాల్గొన్నారు.

పారదర్శకంగా గ్రామ, వార్డు మహిళా పోలీసుల బదిలీలు : ఎస్‌పి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు పారదర్శకంగా గ్రామ, వార్డు మహిళా పోలీసుల బదిలీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు తెలిపారు.సాధారణ బదిలీలో భాగంగా జిల్లాలో వివిధ సచివాలయలో పనిచేస్తున్న మహిళా పోలీసులకు శుక్రవారం మీ కోసం హాల్‌లో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు, మహిళా పోలీసులకు పారదర్శకంగా కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా బదిలీలు సజావుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ బదిలీలను ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనల మేరకే చేస్తామని, బదిలీలు కోరుకునే వారు తన స్వగ్రామం/వార్డు ఉండే సచివాలయం మినహా ఇతర సచివాలయాలను కోరుకోవాలని అన్నారు. మొత్తం మొత్తం సుమారు 400 మందికి పైగా మహిళా పోలీసులు ఆఫ్ లైన్/ఆన్లైన్లో బదిలీ కొరకు దరఖాస్తు చేసుకొని కౌన్సిలింగ్ ప్రక్రియలో పాల్గొన్నరన్నారు. కొంతమంది కోరుకున్న ప్రదేశాలలోకి బదిలీ కోరగా, మరికొంత మంది యధావిధి స్థానాల్లో కొనసాగడానికి అంగీకారం తెలిపారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ లోఅడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ వి.వి నాయుడు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ బి సత్యనారాయణ , ఏ ఓ, ఎం ఎం సుబ్రమణ్యం , ఏఏఓ యంగన్న పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పామర్రు : విజయవాడ-పామర్రు జాతీయ రహదారిపై బల్లిపర్రు గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కొసనం రత్నాకర్ అనే వ్యక్తి మరణించాడు. రత్నాకర్ తన మోటార్ సైకిల్ వాహనంపై శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో విజయవాడ నుండి గుడివాడ వైపు వెళుతుండగా వెనుక నుండి వ్యాన్ గుద్దిన కారణంగా తీవ్ర గాయాలై మృతి చెందినట్లు పామర్రు ఎస్సై వి. రాజేంద్రప్రసాద్ తెలిపారు. మృతుడు గుడివాడ పాలిటెక్నిక్ కాలేజీలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నట్లు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

బందరు మునిసిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మచిలీపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ బాపిరాజుపై చర్యలు తీసుకోవాలని మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ నాయకత్వంలో వైసీపీ కార్పొరేటర్లు శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి ఫిర్యాదు చేశారు. అనంతరం మేయర్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పటి నుండి మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు పాలక వర్గ సభ్యులతో సంబంధం లేకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటూ ప్రజా ప్రతినిధులు హక్కులను కాలరాస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులతో సంబంధం లేకుండా జనరల్ ఫండ్ నిధులు డ్రా చేస్తున్నడని దీనిపై విచారణ నిర్వహించాలని కోరారు. ఏడాది కాలంగా కౌన్సిల్లో బడ్జెట్ పెట్టక పోవడం దుర్మార్గమన్నారు. కలక్టర్ ను కలసి పిర్యాదు చేసిన వారిలో వైసీపీ కార్పొరేటర్లు వైస్ చైర్మన్ ఎం.విజయలక్ష్మి, మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, మేకల.సుధాకర్,అస్గర్, వెంకటేశ్వరావు, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

గుడ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు శివారు స్వతంత్రపురం జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం అవనిగడ్డ సీఐ యువకుమార్ విద్యార్థులకు గుడ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కల్గి ఉండాలని, స్మార్ట్ ఫోన్ లకు ఆకర్షితులై వివిధ యాప్ లను డౌన్లోడ్ చేయరాదన్నారు. ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలన్నారు. బాలబాలికలపై లైంగిక వేధింపులకు, లైంగిక నేరాల రక్షణ చట్టం గురించి వివరించారు. ఈ సమావేశంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, కోడూరు ఎస్ ఐ చాణిక్య పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : సభ్యులు లేవనెత్తిన ప్రజా సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అధ్యక్షురాలు చీలి కల్పన అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడుతూ గత సమావేశంలో చర్చకు వచ్చిన సమస్యల పరిష్కారంతోపాటు, సభ్యులు లేవనెత్తిన నేటి అంశాలపై కూడా దష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి ఎస్ వి శేషగిరిరావు పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

పశువులకు వైద్య పరీక్షలు చేయించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రంలో పశువుల అభివృద్ధికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం తిరుపతి, జాతీయ మాంస పరిశోధన సంస్థ, హైదరాబాద్ వారి ఆద్వర్యంలో రైతు సమ్మేళనా కార్యక్రమం శుక్రవారం వెటర్నరీ కళాశాల పశు గణాబివృవద్ధి సంస్థలో జరిగింది. ఈ కార్యక్రమానికి వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ పి.వి.యస్. కిశోర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ పశుసంవర్ధకం అనేది వ్యవసాయానికి ఒక ముఖ్యమైన భాగం అన్నారు. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడానికి సహాయపడుతుందనీ, పాలు, మాంసం, గుడ్లు వంటి ఉత్పత్తులను పశు సంవర్ధకం ద్వారా ఉత్పత్తి చేయవచ్చు అని తెలిపారు. పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. ఎస్సీ కమిషన్ చైర్ పర్సన్ కె.ఎస్. జవహర్ మాట్లాడుతూ పశు సంవర్ధకం మన ఆర్ధిక వ్యవస్థకు వెన్నెముక అన్నారు. ఈ రంగంలో అభివద్ధి సాధించడానికి, మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. హైదారబాద్‌కు చెందిన జాతీయ మాంస పరిశోధన సంస్థ సంచాలకులు డా. బాల్ బుద్దే, జాతీయ మాంస పరిశోధన సంస్థ, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. బసవా రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖాదికారి డా.చిన్న నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు

కోర్టుకు హాజరైన మాజీ మంత్రి కొడాలి నాని

ప్రజాశక్తి - గుడివాడ : ఓ కేసులో ముందస్తు (యాంటిసిపేటరీ) బెయిల్ కోసం మాజీ మంత్రి కొడాలి నాని శుక్రవారం గుడివాడ కోర్టులో హాజరయ్యారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు వస్త్ర దుకాణంపై జరిగిన దాడి కేసులో కొడాలి నాని కోర్టుకు హజరైనట్లు స్థానిక నాయకులు తెలిపారు. కొడాలి నాని గుడివాడ రావడంతో ఆయన అభిమానులు రాజేంద్రనగర్‌లోని ఆయన నివాసం వద్దకు అధిక సంఖ్యలో వచ్చారు.

దుర్గగుడి రద్దీ ప్రాంతాల్లో ఇఒ పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రి కి విచ్చేసే యాత్రికుల సౌకర్యార్థం దేవస్థానం కల్పిస్తున్న ఉచిత రవాణా వ్యవస్థ నూరు శాతం యాత్రికులకు ఉపయోగపడాలని కార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్ అన్నారు. శుక్రవారం దేవస్థానం బస్సులు, వృద్ధుల, వికలాంగుల వాహనాల వద్ద తీవ్ర రద్దీ ఉంటుంది. దీంతో ఈవో దుర్గా ఘాట్ నుండి కొండ పైకి నడుపుతున్న బస్సులు పరిశీలించి, బస్టాప్‌లో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. కొండ మీద వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన వ్యాన్, బ్యాటరీ వాహనాలు రాకపోకలు గురించి సూచనలు చేశారు. అనంతరం దుర్గా ఘాట్‌లో దుకాణాలు, పారిశుధ్య పరిస్థితులు గమనించి, తగు ఆదేశాలు జారీ చేశారు. రెండో రోజున అన్నవరం దేవస్థానం తరపున అమ్మవారికి సారె సమర్పించారు. దేవస్థాన ఈవో వి.సుబ్బారావు దంపతులు అమ్మవారికి సారె సమర్పించగా శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానం ఈవో సాదర స్వాగతం పలికారు. ఇంద్రకీలాద్రి పై యాత్రికులకు కల్పిస్తున్న వసతులు, పారిశుధ్యం, త్రాగునీరు, ప్రసాదం తయారీ, అన్నదాన కేంద్రం తీరు తెన్నులు గురించి దేవదాయ శాఖ అదనపు కమిషనర్, మౌళిక వసతుల నోడల్ అధికారి టి. చంద్ర కుమార్ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి యాత్రికులకు అందుతున్న సౌకర్యాల పై పలు వివరాలను ఈవో అడిగి తెలుసుకున్నారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మచిలీపట్నం బార్ అసోసియేషన్ న్యాయవాది బి శ్యామ్ కుమార్ పై మచిలీపట్నం డి.ఎస్.పి సిహెచ్.రాజు అమానుష చర్యలను ఖండిస్తూ శుక్రవారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ 'న్యాయవాదుల రక్షణ చట్టం' అమలును విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, బద్దుల వెంకట రామయ్య, ఆరెపల్లి వెంకటేశ్వర్లు, జోనేబోయిన శ్రీనివాసరావు, దాసరి నాగేశ్వరావు, కె.శ్రీనివాసరావు, ఎం.ఆంజనేయులు, అంకమ్మ రాజు, పూల నాగరాజు, ప్రతాపరెడ్డి, బసవయ్య, బూడిద నరసింహారావు, చిన్న గాంధీ, నరేష్, మహంతి, ఆలేటి కిషోర్, భిక్షమయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

9న సమ్మె విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : టీడీపీ కూటమి ప్రభుత్వం ట్రూ అప్, సర్దుబాటు చార్జీల పేరిట రూ. 15,485 కోట్ల అదనపు భారాలను మోపి రాష్ట్ర ప్రజలను దగా చేసిందంటూ సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు మండిపడ్డారు. సిపిఎం పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో స్మార్ట్, స్పీడ్ మీటర్ల బిగింపు ప్రక్రియను నిరసిస్తూ శుక్రవారం 50వ డివిజన్ ఆర్ సి ఎం స్కూల్ కొండ ప్రాంతంలో వినతి పత్రాలతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు పాల్గొని టిడిపి కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తూర్పారబట్టారు. ఈ కార్యక్రమంలో 50 డివిజన్ సిపిఎం నాయకులు ఎన్.గురవ్వ, కె.రమణమ్మ, పద్మ,సిహెచ్.రమణ, కె.లక్ష్మణరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **విజయవాడ :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తిరిగి పున: ప్రారంభించి వారికి సంక్షేమ పథకాలు కొనసాగించాలని, లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కార్మికులకు 2సెంట్లు ఇళ్ల స్థలం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని కోరుతూ జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మధురానగర్ పప్పుల మిల్ సెంటర్ వద్ద ఉన్న బిల్డింగ్ వర్కర్స్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ నిర్మాణ కార్మిక సంఘం సెంట్రల్ సిటీ గౌరవ అధ్యక్షులు కె.దుర్గారావు, సిఐటియు సెంట్రల్ సిటీ కార్యదర్శి యం బాబూరావు, నగర ప్రధాన కార్యదర్శి బి.గోవింద్, ఇతర నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బొబ్బిలి శ్రీను,కమిటీ సభ్యుల సత్యం మేస్త్రి పాపినాయుడు మేస్త్రి రామకష్ణ మేస్త్రి మహేష్ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ ఆరోపించారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) తిరువూరు నగర పంచాయతీ కమిటీ మహాసభ స్థానిక సాధిఖానాలో చాపలమడుగు నాగరాజు, సామ్రాజ్యం అధ్యక్షతన శుక్రవారం జరిగింది. యూనియన్ రాష్ట్ర కోశాధికారి జ్యోతి బస్ మాట్లాడారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ తిరువూరు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చేపల మడుగు నాగరాజు ఉపాధ్యక్షులుగా మారిపోగు నాగరాజు, విజయమ్మ కార్యదర్శి మోదుగు సురేష్, సహాయ కార్యదర్శులుగా గురజాల సుందరరావు, గద్దల బోదెమ్మ, కమిటీ సభ్యులుగా నరసింహారావు, పుల్లారావు, మోదుగు కొండయ్య, రమణ, వెంకటరమణ, దుర్గారావు, గౌరవ సలహాదారులుగా కృష్ణయ్య గౌరవ అధ్యక్షులుగా బలగాని వెంకటేశ్వరావు ఎన్నికయ్యారు.

అడ్డగోలు ప్రతిపాదనలు ఆమోదిస్తే నిధులెలా ?

మేయర్ రాయన భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి - విజయవాడ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా విజయవాడ నగరాభివృద్ధికి స్థానిక టిడిపి కూటమికి చెందిన ప్రజాప్రతినిధులు, సంబంధిత కార్పొరేటర్లు ఏ మేరకు నిధులు తీసుకొచ్చి, అభివృద్ధి చేశారో నగర ప్రజలకు వెల్లడించాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ డిమాండ్ చేశారు. వివిఎంసిలోని వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకటసత్యనారాయణ చాంబర్‌లో డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజతో కలిసి మేయర్ భాగ్యలక్ష్మీ విలేకరులతో మాట్లాడారు. కనీసంగా నగరపాలక సంస్థ కౌన్సిల్‌లో ఎక్స్ అఫిషియో మెంబర్లగా కూడా ప్రమాణ స్వీకారం చేయని ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు కౌన్సిల్‌లోని అధికార వైసిపిపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా టిడిపి కూటమికి చెందిన ప్రజాప్రతినిధులు, ఆపార్టీ నాయకులు పార్టీలకతీతంగా కార్పొరేటర్లందరిని కలుపుకొని ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి ఈ నగరానికి రావాల్సిన వందల కోట్ల నిధులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. నగరానికి సంబంధించిన నిధులు, ఇతర అంశాల్లో ఏమాత్రం పట్టించుకోకుండా వైసిపిపై ఆరోపణలు, విమర్శలు చేస్తే ఈ నగరానికి, ప్రజలకు ఒరిగేదేమి ఉండదని వారు గుర్తిస్తే మంచిదని హితవుపలికారు. నగరాభివృద్ధికి వైసిపి ఆటంకం కాదని, గడిచిన ఈ నాలుగేళ్లకు పైగా నగరంలో అనేక అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు తమ కౌన్సిల్ కాలంలోనే చేపట్టి, అమలు చేశామని గుర్తుచేవారు. వివిఎంసిలోని రెవెన్యూ, ఎస్టేట్ విభాగాలు మినహా ఇతర విభాగాల నుంచి వివిఎంసి ఖజానాకు ఎటువంటి ఆదాయాలు రావడం లేదన్నారు. నగరాభివృద్ధికి సంబంధించి ఆయా అంశాల్లో బడ్జెట్ కేటాయింపులు ఏ విధంగా ఉన్నాయి, ఏ మేరకు ఖర్చు చేయాలి...ప్రాధాన్యతలు ఏమిటి...వాస్తవ అంచనాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకోవాలని, కానీ 88 (ఐ) రూపంలో ఆఫీసు వైపు నుంచి ఆచరణకు సాధ్యం కాని కోట్లాది రూపాయల ప్రతిపాదనల రూపంలో కౌన్సిల్‌కు తీసుకొచ్చి ఆమోదించాలంటే కుదిరేపని కాదన్నారు. కొందరు నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం జాతీయ రహదారుల పక్కన ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందిగా తయారయ్యే చోట ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలని, ఐలా పరిధిలో 485 గృహాలకు మంచినీరు ఇవ్వాలని కౌన్సిల్‌లో పెట్టిన ప్రతిపాదనలను తిరస్కరిస్తే... కూటమికి చెందిన కార్పొరేటర్లు, నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. అలాగే సింగ్‌నగర్ ఎక్సెల్‌ప్లాంట్ వాంబేకాలనీ వద్ద మినిబస్టాండ్ ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో హెూల్ సేల్ చేపలమార్కెట్ ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదన తీసుకురావడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఐలా పరిధిలో ఇప్పటికే రూ.25 లక్షల వరకు వివిఎంసికి బకాయిలున్నారని, వాటిని చెల్లించకుండా మంచినీరు వివిఎంసి నుంచి ఎలా ఇవ్వాలని ప్రశ్నించారు. కృష్ణానది వెంబడి రిటైనింగ్ వాల్ నిర్మాణం, ఎస్‌టిపిల నిర్మాణం, వీధిలైట్ల ఏర్పాటు, రిజర్వాయర్ల నిర్మాణం తదితర అనేక అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని, నగరాభివృద్ధికి వైసిపి కట్టుబడి ఉందని అన్నారు.

మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదు

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ

ప్రజాశక్తి - విజయవాడ : టిడిపి కూటమి ప్రభుత్వం అదానీ వంటి కార్పొరేట్ల సేవలో తరిస్తూ మున్సిపల్ కార్మికుల సమస్యలను గాలికొదిలేసిందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ విమర్శించారు. విజయవాడ ధర్నా చౌక్‌లో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారానికి మూడో రోజుకు చేరింది. ఈ సమ్మెలో పాల్గొంటున్న కార్మికులనుద్దేశించి సుబ్బరావమ్మ మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న న్యాయమైన ఆందోళన, పోరాటానికి అండగా ఉంటామన్నారు. వేతనాల పెంపుదల, సంక్షేమ పథకాలు సాధించుకునేంత వరకు ఆందోళనను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ జులై 4 నుండి పారిశుధ్య, డ్రైనేజీ, వెహికల్ డిపో తదితర విభాగాలకు చెందిన మున్సిపల్ కార్మికులు సమ్మెలోకి వస్తే నగర జీవనం స్తంభించిపోతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జీవో నెంబరు 36 ప్రకారం తమ జీతాలను రూ.21 వేలకు, రూ.24 వేలకు పెంచాలని ఇంజినీరింగ్ కార్మికులు కోరుతున్నారన్నారు. యూనియన్ నగర అధ్యక్షుడు జ్యోతిబసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా రంగాల నాయకులు డి.స్టీఫెన్ బాబు, దుర్గారావు, నారాయణ , నల్ల శీను,శివ, టి.చిన్ని, కృష్ణవేణి, కుమారి, స్వరూప, దుర్గాప్రసాద్, కిషోర్, కోటేశ్వరరావు, రవి, టి.తిరుపతమ్మ, జై.విజయలక్ష్మి, టి. ప్రవీణ్, సేలం దాసు, వి.సాంబులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం, మల్లెల గ్రామ శివారు మామిడి తోటలో పేకాట శిబిరం పై శుక్రవారం రాత్రి మెరుపు దాడి చేశారు. మొత్తం 25 మంది జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 93,470 నగదు, నాలుగు కార్లు, ఆటో, బైక్ సీజ్ చేశారు. కేసు నమోదుచేసి దర్యా ప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సత్యనారాయణ తెలిపారు. మైలవరం ఏసీపీ యు. ప్రసాదరావు ఆదేశా ల మేరకు సిఐ గిరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతోరైతు మృతి

ప్రజాశక్తి - నందిగామ : చందర్లపాడు గ్రామంలో పొలంలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో రైతు బూతుకూరి గోపాలరెడ్డి శు క్రవారం మృతి చెందారు. గోపాల్ రెడ్డికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మృతదేహాన్ని నందిగామ మాజీ ఎంఎల్ఎ డాక్టర్ మొండి తోక జగన్మోహనరావు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను, పరామర్శించి, సానుభూతిని తెలిపారు.

న్యాయవాదికి నివాళి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో నివాసం ఉంటున్న ప్రస్తి 91 స్టడీ సర్కిల్ ప్రిన్సిపాల్, న్యాయవాది కామా వెంకటేశ్వరరావు (64) శుక్రవారం గుండె పోటుతో మృతి చెందారు. మృతునికి భార్య, పిల్లలున్నారు.

సిపిఎం సభ్యుడు కృష్ణయ్య మృతి

ప్రజాశక్తి - విజయవాడ : మధురానగర్‌కు చెందిన సిపిఎం సీనియర్ సభ్యులు వై.కృష్ణయ్య శుక్రవారం రాత్రి మృతిచెందారు. గత కొద్దికాలంగా ఆయన అనారోగ్యంతో ఉన్నారు. 29వ డివిజన్ మధురానగర్ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. ప్రస్తుతం పార్టీ సీనియర్ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఆయన అంత్యక్రియలు శనివారం జరుగుతాయి.

ఇస్కాన్ ఆధ్వర్యాన జగన్నాథుని రథయాత్ర

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : పూరి జగన్నాథుని రథయాత్ర పురస్కరించుకొని విజయవాడలో ఇస్కాన్ శాఖ ఆధ్వర్యాన శుక్రవారం జగన్నాధుని రథయాత్ర నిర్వహించారు. కళాకారుల బందాలతో సితార గ్రౌండ్స్ దగ్గర ప్రారంభమైన రథయాత్ర శివాలయం, స్వాతి థియేటర్, కుమ్మరిపాలెం సెంటర్, రథం సెంటర్ల మీదుగా సీతమ్మ వారి పాదాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గుండిచా మందిరం వద్దకు చేరుకుంది. రథపూజా కార్యక్రమంలో ఇస్కాన్ ఇస్కాన్ అధ్యక్షలు చక్రధారి దాస్, లైలా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత గోకరాజు గంగరాజు, పశ్చిమ ఎంఎల్ఎ సుజనా చౌదరి, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు. సుమారు 6 కిలోమీటర్ల సాగిన ఈ యాత్ర 4 గంటలపాటు జరిగింది. జగన్నాథుడు బలబద్రుడు సుభద్ర దేవి వేంచేసి ఉన్న రథం పురవీధుల్లో నడుస్తుండగా రోడ్లపై రంగవల్లులతోనూ, ముగ్గులతోనూ ఆహ్వనిస్తూ వీధులను అలంకరించారు. రథం కొనసాగినంతసేపు వీధులలో వీధులను శుభ్రం చేస్తూ , పూలు జల్లారు. రథయాత్రలో ఇస్కాన్ జిబిసి రేవతి రమన్ ప్రభుజీ, ప్రముఖ పారిశ్రామిక వేత్త తొండెపు హనుమంత రావు, వివిధ రాజకీయ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఎకెటిపి పాఠశాలలో స్టడీ మెటీరియల్ పంపిణీ



ప్రజాశక్తి - విజయవాడ : సత్యనారాయణపురంలోని ఎకెటిపి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో హ్యాపీలైఫ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు సోషల్ స్టడీస్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగిశెట్టి శ్రీనివాసరావు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు ఉమర్ అలీ, హ్యాపీలైఫ్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ మామిడి శ్రీనివాసరావు, ఎన్‌సిసి అధికారి కృష్ణ ప్రసాద్, సింహాద్రి మస్తాన్, సక్కుబాబు తదితరులు పాల్గొన్నారు. సీనియర్ సోషల్ ఉపాధ్యాయులు జీవిఎల్ నరసింహారావు ఇచ్చిన ఆర్థిక సహకారంతో ఈ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.

'ఆక్వా' సమస్యల పరిష్కారానికి చర్యలు : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి -కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలోని ఆక్వా పరిశ్రమల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో మత్స్య, ఇరిగేషన్, కాలుష్య నియంత్రణ మండలి, డ్రైనేజీ శాఖల అధికారులతో ఆక్వా పరిశ్రమల సమస్యలపై చర్చించారు. జిల్లా తీర ప్రాంతం పరిధిలో ఆక్వా సాగు ఎక్కువగా సాగవుతుందని, ఈ నేపథ్యంలో జిల్లాలో రొయ్యలను ప్రాసెస్ చేసే యూనిట్లు దాదాపు 7 ఉన్నాయని, రొయ్యలను ప్రాసెస్ చేయడానికి వినియోగించిన నీటిని సాగునీటి కాలువలకు పంపించేందుకు అనుమతించాలని ఆక్వా పరిశ్రమ పారిశ్రామికవేత్తలు కలెక్టర్ ను కోరారు. శుద్ధి చేసిన నీటినే కాలువలకు వదిలేవారమని, కొంతమంది రైతులు నుంచి వ్యతిరేకత రావడంతో నీటిని బయటకు పంపేందుకు తాము అవస్థలు పడుతున్నామని తెలిపారు. వాస్తవానికి శుద్ధి చేసిన నీటినే బయటకు పంపుతామని, ఆ నీరు పొలాలకు సైతం వినియోగించుకోవచ్చని, ఆ విధంగా కొంతమంది రైతులు ఆ నీటిని వారి నారుమడులకు కూడా వాడుకునేవారని కలెక్టర్ దష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ త్వరలో సంబం ధిత పరిశ్రమలను సందర్శించి నీటిని పరిశీలిస్తామన్నారు. మత్స్య, వ్యవసాయ శాఖ అధికారులు నీటి నమూనాలను ల్యాబ్ లకు పంపించి పరీక్షించాలని సూచించారు. వచ్చిన ఫలితాలను బట్టి తగు నిర్ణయం తీసుకుంటామని పారిశ్రామికవేత్తలకు తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్ రావు, మత్స్య శాఖ అధికారి ఏ.నాగరాజు, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ శ్రీనివాసరావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ కుమార్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మనోహర్ రావు, ఆక్వా పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

ఎంపిడిఒను అభినందిస్తున్న దృశ్యం

మొవ్వ ఎంపిడిఒగా సుహాసిని బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండల పరిషత్ అభివద్ధి అధికారిణిగా శుక్రవారం డి సుహాసిని బాధ్యతలు చేపట్టారు. ఆమె పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు మండల పరిషత్ అభివద్ధి అధికారిణిగా కొనసాగుతూ బదిలీపై మొవ్వకు విచ్చేశారు. ఈ మండల అభివద్ధి అధికారిణిగా కొనసాగిన జే విమాదేవి పెదపారుపూడి మండల అభివద్ధి అధికారిణిగా బదిలీ అయ్యారు. సుహాసినిని డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ కే పరమాత్మ, కార్యాల ఏవో ఎన్. శ్రీనివాసరావు, ఆర్.డబ్ల్యు.ఎస్ డీఈ వి. సత్యనారాయణ, జే.ఏ. సిహెచ్ రామ్మూర్తి, ఆర్.డబ్ల్యు.ఎస్ ఏఈ కెఎస్ఆర్ కే ప్రసాద్, తదితరులు పుష్పగుచ్ఛంతో అభినందించి స్వాగతం పలికారు.

గుర్తింపులేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ధర్నా

ప్రజాశక్తి- కలక్టరేట్ (కష్ణా) : కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్మడం, ఎటువంటి గుర్తింపు లేకుండా కళాశాలలు నడుపుతున్న వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్), పెట్రియాటిక్ డెమోక్రటిక్ మూవ్మెంట్ కష్ణాజిల్లా నాయకత్వం ఆద్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఛాంబర్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయికుమార్, పిడిఎం కష్ణాజిల్లా కన్వీనర్ ప్రముఖ న్యాయవాది నున్న అరవింద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఎటువంటి అనుమతులు పొందకుండా పాఠశాలలు నడుపుతూ వారు చెప్పిన ఫీజులు కట్టాల్సిందే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. మరి ముఖ్యంగా మచిలీ పట్నంలో వర్షం పడితే పుట్టగొడుగులు ఎట్లా పుట్టుకొస్తాయో ఆ విధంగా ప్రతి సందుకు పది పాఠశాలలు, కళాశాలలో పుట్టుకొస్తు న్నాయని, వాటికి ఎటువంటి అనుమతులు లేకపోయినా తరగతులు నిర్వహిస్తున్నరన్నారు.కానీ విద్యాశాఖ అధికారులు ఒక్కరు కూడా స్పందించి ఒక్క పాఠశాలను కానీ కళాశాలలో తనిఖీలు నిర్వహించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కష్ణాజిల్లా కార్యదర్శి సాదిక్ బాబు నాయకులు సిద్దు, ప్రిన్స్ , రోహిత్, హుస్సేన్ పాల్గొన్నారు.

కృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కూరపాటి కృష్ణమూర్తికి ఘన నివాళి

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం సిపిఎం సీనియర్ నాయకులు కూరపాటి కృష్ణమూర్తి సంస్మరణ సభ శుక్రవారం వేములమడ గ్రామంలో మండల కమిటీ సభ్యులు బొల్లా సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు, ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ కృష్ణమూర్తి కార్మిక, రైతు, పేద వర్గాల సమస్యలపై నిత్యం పోరాడుతూ నిజాయితీగా ఉండేవారని అన్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పాటూరి రామయ్య , ఉప్పులేటి కల్పన, డి వై దాసు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, యద్దనపూడి మధు, ఘంటసాల మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు, పామర్రు మండల కార్యదర్శి ఓ గంగాధర్ ప్రసాద్, గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు, సిఐటియు జిల్లా నాయకులు ఎం డి కరిముల్లా, మొవ్వ మండల సిఐటియు కార్యదర్శి కాకి రాజశేఖర్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సత్కారం

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ప్రశంసలందుకున్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లాకే గర్వకారణమని యోగా గురువులు ఘంటసాల గురునాథ్ బాబు, మద్దాల చింతయ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నగరంలోని గాంధీనగర్ ఉదయపు నడక మిత్రమండలి భవనంలో యోగా గురువులు గురునాథ బాబు, చింతయ్య నిర్వహించిన యోగా శిక్షణ తరగతుల్లో పాల్గొని యోగాసనాలు వేశారు. అనంతరం యోగ గురువులు ఏపీ యోగాసభ సభ్యులు, అభ్యాసకులు, చిన్నారులు అందరూ కలిసి జిల్లా కలెక్టర్ కు మొక్కలు, పుష్పగుచ్చాలు,ఇచ్చి శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యోగా గురువులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గత సంవత్సరం నుండి యోగ కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మానసిక, శారీరక దఢత్వం కోసం యోగా శిక్షణ తరగతుల్లో స్వయంగా పాల్గొనడమే కాకుండా ఉద్యోగులను సైతం భాగస్వాములుగా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో యోగ సభ సభ్యులు వడ్డీ శ్రీనివాసు, ట్రస్టీ యారా జగన్మోహన్రావు, సమాచార శాఖ ఉపసంచాలకులు వెంకటేశ్వర ప్రసాద్, జడ్పీ ఏవో మానేపల్లి శ్రీనివాస్, సబ్ రిజిస్ట్రార్ పి రాము పాల్గొన్నారు.

వెండి నాగపడగ బహూకరణ

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ప్రకాశం జిల్లా కు చెందిన భక్తులు శుక్రవారం వెండి నాగపడగ బహుకరించారు. దర్శి వాస్తవ్యులు యారాశి శ్రీకాంత్ రెడ్డి , చంద్రిక కుటుంబ సభ్యులు స్వామివారికి భక్తితో 550 గ్రాములు బరువు కలిగిన వెండి నాగపడగ (సుమారుగా 60 వేల రూపాయలు) స్వామివారికి కానుకగా ఆలయ సూపర్డెంట్ బొప్పన సత్యనారాయణకు అందించారు. దాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

30న మచిలీపట్నంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రముఖ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ నెల 30న సోమవారం ఉదయం 9:30 గంటలకు మచిలీపట్నం లోని బైపాస్ రోడ్‌లోని గల కృష్ణవేణి ఐ.టి.ఐ కళాశాలలో "కంపెనీ స్పెసిఫిక్ డ్రైవ్" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ తెలిపారు. ఈ "కంపెనీ స్పెసిఫిక్ డ్రైవ్"లో ప్రముఖ "ఎమ్ఆర్ఎఫ్ లిమిటెడ్" కంపెనీ వారు పాల్గొంటున్నారని జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలో గల ఉద్యోగాలకు పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా మరియు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన 18 నుండి 28 సంవత్సరాలలోపు యువకులు మాత్రమే అర్హులని అన్నారు. ఎంపిక అయిన వారికి 17,500 నుండి 20,500 వరకు వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 99664 89796 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.

1న ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల రజితోత్సవ వేడుకల్లో భాగంగా వారి సౌజన్యంతో కట్టుడు పళ్ళ విభాగం ఆధ్వర్యంలో భాగ్య విధాత చారిటబుల్ ట్రస్ట్ వారి సమన్వయంతో జూలై 1, 2 తేదీలలో పూర్తిగా పళ్ళు లేని వారికి అత్యంత ఖరీదైన, అరుదైన రోజు తీసి పెట్టుకునే కట్టుడు పళ్ళ సెట్టు తయారుచేసి అమర్చే చికిత్సకు సంబంధించిన దంత వైద్య శిబిరం ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ తెలిపారు. ఈ దంత వైద్య సేవలు పొందేవారు జులై 1 తేదీ ఉదయం 10 గంటలకు మండలంలోని సింగలూరు గ్రామం లో వైద్య శిబిరానికి చేరుకోవాలని కోరారు. వివరాలకు 9849 67 4267 ఈ నెంబర్ కు సంప్రదించాలని ఆయన కోరారు.

ఎక్స్‌రే, సిఆర్ యూనిట్ ప్రారంభం

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం గూడూరు గ్రామంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎక్స్ రే, సీ ఆర్ యూనిట్‌ను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వారి ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సదుపాయాలు రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కూటమి నాయకులు డీసీ చైర్మన్ పోతన స్వామి, దాసరి ఉమా సాయిరాం, హాస్పటల్ డైరెక్టర్స్ రాసంశెట్టి దుర్గారావు, బేతల స్వామి,మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాస రావు పాల్గొన్నారు.

9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు అన్నారు. కార్మిక వర్గం పెద్ద ఎత్తున ర్యాలీ ప్రదర్శనలు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకించాలని కోరారు. ఈ సందర్భంగా ఉయ్యూరు మండలంలోని కాటూరు కలవ పాముల గండిగుంట గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమ్మె నోటీసులు అందించారు. నగరపంచాయతీలో సివిల్ సప్లై పెద్ద ముఠా, మున్సిపల్ కార్మికులు సమ్మె నోటీసులు నగరపంచాయితీ మేనేజర్‌కు ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను సవరించి ఫ్యాక్టరీ పెట్టుబడుదారులకు అనుకూలంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చిందని ఆయన ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని అన్నారు. కార్మిక వర్గానికి కనీస వేతనాలు రూ.26,000 చెల్లించాలని చెప్పారు. ఉయ్యూరు పట్నంలోని ఆటోనగర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునః ప్రారంభం చేసి సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కష్ణా జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్, మున్సిపల్ కార్మికులు జగన్ తిలక్ లక్ష్మి జయమ్మ పెద్ద ముఠా కార్మికుల సంఘం హమాలి నాయకులు చింతయ్య శంకర్ రత్తయ్య వినయ్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరమ్మ రంగమ్మ లక్ష్మి శ్రీను ఏసేబు వాణి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు మండలంలో సమ్మె నోటీసులు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గుడివాడ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ జులై 9వ తేదీన సమ్మెలో పాల్గొంటామని మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావుకి సమ్మె నోటీసును శుక్రవారం అందజేశారు. కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని , దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతుందని నోటీసులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధనాల సత్యనారాయణ, ముత్యాల ఏడుకొండలు, సోమేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నో ఏళ్లుగా రాని నష్టపరిహారం

ప్రజాశక్తి మైలవరం : రహదారి విస్తరణలో నివాసాలు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం ఇవ్వడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండటంతో పరిహారం కాస్త పరిహాసంగా మారింది. 2016-17 సంవత్సరంలో మైలవరం నుండి నూజివీడు వరకు రహదారి విస్తరణలో భాగంగా వెల్వడం, చంద్రాల గ్రామాలకు చెందిన 130 మంది బాధితులు తమ ఇల్లు, స్థలాలను కోల్పోయారు. అప్పటి అధికారులు ఒకటికి మూడు రెట్లు నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. వారి మాటలు నీటి మూటలు గానే మిగిలాయి. వెల్వడం గ్రామానికి సంబంధించి 65 మంది బాధితులకు గాను 15 మందికి నష్టపరిహారం రావాల్సి ఉంది. చంద్రాల గ్రామానికి సంబంధించి 65 మంది కి నాలుగున్నర కోట్లు రావాల్సి ఉంది. చంద్రాల గ్రామానికి సంబంధించి ఏ ఒక్కరికి కూడా ఏడేళ్ల దాటిన ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం రాకపోవడంతో పలుదపాలుగా ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. చంద్రాల గ్రామ బాధితులలో 9 మంది మరణించారు. అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగారు. కలెక్టర్, ఆర్డీవోల దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లి తమ గోడును సిపిఎం పార్టీ నాయకులతో కలిసి వెల్లబోసుకున్నారు. చివరకు అవార్డు (ఎవరెవరికి ఎంత నష్టపరిహారం ఇవ్వాలో) పాస్ అయ్యింది. కానీ నష్టపరిహారం మాత్రం అందలేదు. ఇటీవల రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. అయినా ఫలితం లేదు. దీంతో లోకేష్ బాబు నువ్వైనా కరుణించయ్య అని ఇటీవల ఫ్లెక్సీ బ్యానర్లు ప్రదర్శించి నిరసన తెలిపారు. సిపిఎం పార్టీ సంఘీభావంతో పలు దఫాలుగా రాస్తారోకో చేసేందుకు సిద్ధమయ్యారు. మైలవరం తహశీల్దార్ ఇచ్చిన హామీ మేరకు ఆందోళన విరమించారు. శుక్రవారం మరల రహదారికి ఇరువైపులా తమ సమస్యను లోకేష్ కు విన్నవించిన ఫోటో, ఫ్లెక్సీలను ప్రదర్శించి నిరసన కార్యక్రమం చేపట్టినందుకు సిద్ధమయ్యారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన ఫలితం లేదని, ఓట్ల కోసం వచ్చిన నాయకులు నన్ను గెలిపిస్తే నేను గెలిచిన వెంటనే మీ సమస్య ను తీరుస్తానని హామీఇచ్చి గెలిచిన తర్వాత మాగోడును పట్టించుకోలేదని, ముఖం చాటేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలు దఫాలుగా సిపిఎం పార్టీ సంఘీభావంతో నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో సమస్య ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. నాలుగైదు రోజుల్లో ఆర్డీవోని చంద్రాల తీసుకువస్తానని బాధితులను ఒక్కొక్కరిని మాట్లాడిస్తానని తాసిల్దార్ హామీ ఇచ్చారు.

మహిళలతో మాట్లాడుతున్న పోలీసులు

ఒక్క రూపాయి రాలేదు
అలివేలు వెంకట పుల్లమ్మ, బాధితురాలు, చంద్రాల

రహదారి విస్తరణలో ఇల్లు కోల్పోయాను. ఒక రూపాయి కూడా రాలేదు. మా పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. డబ్బులు ఇస్తేనే నన్ను చూస్తాము అని అంటున్నారు. ఆ డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి.

ఇల్లు మొత్తం కోల్పోయాను
బొడ్డు రాధా రాణి, బాధితురాలు చంద్రాల

రోడ్డు విస్తరణలో మేము ఉంటున్న ఇల్లు మొత్తం కోల్పోయాను. నాకే ఎక్కువగా నష్టం జరిగింది. చేతిలో డబ్బులు లేకపోవడంతో చాలా ఇబ్బందిగా ఉంది. నష్టపరిహారం ఎప్పుడు వస్తుందో అని ఎదురుచూస్తూ ఉన్నాను.

ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు కేబీఎన్ కళాశాలలో ఈనెల 30వ తేదీ (సోమవారం) నుంచి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న కె.బి.ఎన్. కళాశాల ఇంటర్ విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ బెక్కం విజయ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ లోని అన్ని గ్రూపు సబ్జెక్ట్ లకు శిక్షణ ఇస్తామని, ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు తరగతులు జరుగుతాయన్నారు. శిక్షణకు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 7995250842 / 8106158174 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఇంద్రకీలాద్రిపై మొబైల్ ఏటిఎం సేవలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : యాత్రికుల సౌకర్యార్థం ఇంద్రకీలాద్రిపై మొబైల్ ఏటియం సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్ తెలిపారు. కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ ఏటియం సేవలను శుక్రవారం దేవస్థానం ఘాట్ రోడ్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కెనరాబ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల పట్టణంలో శుక్రవారం రాత్రి అక్రమంగా రవాణాకు సిద్ధంగా ఉన్న 25 బస్తాల రేషన్ బియ్యం నిల్వలను రెవెన్యూ సిబ్బంది పట్టుకున్నారు. స్థానిక గొట్టుముక్కల రోడ్డులో సత్యం అనే అక్రమ రేషన్ బియ్యం వ్యాపారి 25 బస్తాల రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతానికి తరలించేందుకు సిద్ధమౌతుండగా రాబడిన సమాచారం మేరకు రెవిన్యూ సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. పట్టుబడిన బియ్యం బస్తాలను సీజ్ చేసి, సంబంధించిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు రెవిన్యూ సిబ్బంది తెలిపారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి - తిరువూరు : ఎ.కొండూరు మండలం, కోడూరు ఆదర్శ ప్రాథమి క పాఠశాలకు అవసరమైన రూ.14వేలు విలువ చేసే ప్రింటర్‌ను పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రవాస భారతీయుడు వై.చైతన్య వితరణ చేశారు. ఆయన తల్లి నాగ శిరోమణి జ్ఞాపకార్థంగా శుక్రవారం పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రాంప్రదీప్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి.శరత్ బాబు, గ్రామ పెద్దలు వై.చంద్ర శేఖరరావు, వై.కృష్ణారావు, సిహెచ్.రమేష్, ఉపాధ్యాయులు డి.నాగేంద్రరావు, వి.తేజస్విని, వి.జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలంలోని చిట్టేల గ్రామంలో పశువైద్యులు జీవాలకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి శ్రీనివాసరావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వర్షాకాలంలో పశు పక్షాదులు సైతం వ్యాధుల బారిన పడకుండా పశువులకు ఉచితంగా నత్తల నివారణ మందులు పంపిణీ చేయటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధం రవికుమార్, మాజీ ఉప సర్పంచ్ బండి కృష్ణ, వెటర్నరీ డాక్టర్ శ్వేత, మేకల, గొర్రెల యజ మానులు పాల్గొన్నారు.

పేట మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఏపీ సిఆర్డిఏ నుంచి క్రిటికల్ ఎంప్లాయిస్ స్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ కింద జగ్గయ్యపేట పురపాలక సంఘానికి మంజూరు చేసిన 3 కోట్ల 68 లక్షల 87 వేల రూపాయల నిధులతో చేపట్టనున్న 31 పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. అమృత్ 2.0 ప్రాజెక్ట్ వాటర్ యాక్షన్ ప్లాన్ కింద జగ్గయ్యపేట పురపాలక సంఘంలో బలహీన వర్గాలు వర్గాల కాలనీలకు మంచినీటి సరఫరా సౌకర్యాల కల్పనకు 11.27 కోట్లు మంజూరయ్యాయి. అమృత్ 2.0 ప్రాజెక్ట్ వాటర్ ఆక్షన్ ప్లాన్ ద్వారా జగ్గయ్యపేట పురపాలక సంఘానికి ఊర చెరువు అభివృద్ధి నిమిత్తం 3.9 కోట్లు మంజూరు. పురపాలక సంఘ పరిధిలోని వివిధ వార్డుల్లో వీధి దీపాల సమస్య పరిష్కారానికి రూ.9. 62 లక్షల రూపాయలతో ఎల్ఇడి లైటలు, ఇతర పరికరాలు తెప్పించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో వైసిపి కౌన్సిలర్ వట్టెం మనోహర్ మాట్లాడుతూ పట్టణ పురపాలక సంఘం కౌన్సిల్ ఏర్పడి దాదాపుగా మూడున్నర సంవత్సరాలు అవుతున్న గత ప్రభుత్వంలో చేసుకున్న అభివృద్ధి తప్ప ఈ ఏడాది కూటమి పాలనలో తమ వార్డులో పదివేల రూపాయలు పనులు కూడా నిర్వహించలేదని పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కృష్ణారావు, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న ఛైర్మన్ రాఘవేంద్ర

కుటుంబ సాధికారత సర్వే చేపట్టాలి

ప్రజాశక్తి- జగ్గయ్యపేట: పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సీనియర్ అసిస్టెంట్ శ్రీదేవికి సిపిఐ పట్టణ సమితి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ కుటుంబ సాధికారత సర్వే మ్యాపింగ్ గత ఐదు సంవత్సరాల క్రితం ప్రభుత్వం చేసిందన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ప్రభుత్వ పథకాలను అందించాలనే ఉద్దేశంతో కొత్త రేషన్ కార్డులను అర్హులైన వారికి ఇవ్వాలనగా, అర్హులైన రేషన్ కార్డు లబ్దిదారులు చాలామంది అర్జీలు పెట్టుకు న్నా రన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జగ్గయ్యపేట పట్టణ సమితి సభ్యులు షేక్ కరీం, మెటికల శ్రీనివాసరావు, ట్రాలీ ఆటో డ్రైవర్స్ వర్క్స్ సభ్యులు యం మురళీకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానంటూ స్థానిక ఎంఎల్ఏ యలమంచిలి సుజనా పేర్కొన్నారు. శుక్రవారం పశ్చిమలోని 43, 45 డివిజన్ల పరిధిలో 3,550 మీటర్లు, 54,55 డివిజన్ల పరిధిలో 1,050 మీటర్లు, 39, 44 డివిజన్లలో 1,270 మీటర్లు పొడవైన స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణం కోసం రూ.7 కోట్ల నిధులతో చేపట్టనున్న స్టాంమ్ వాటర్ డ్రైన్ల, అభివృద్ధి పనులకు కూటమి నేతలతో కలిసి ఎంఎల్ఏ ఆయా డివిజన్లలో శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కషి చేస్తున్నానని, అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు.

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ కాకాని వెంకటరత్నం కళాశాల నందిగామ ఎన్‌సిసి విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాయప్ప, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగాధిపతి డాక్టర్ పి.రజినీకాంత్‌లు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయప్ప మాట్లాడుతూ 1987 డిసెంబర్ 7న యుఎన్ఓ జనరల్ అసెంబ్లీ ప్రతి సంవత్సరం జూన్ 26ని మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించిందని తెలిపారు. ఈ ఏడాది బ్రేక్ ది సైకిల్ స్టాప్ ఆర్గనైజ్డ్ క్రైమ్ అనే అంశాన్ని నిర్ణయించారని తెలిపారు. ఎన్సిసి విభాగాధిపతి డాక్టర్ పులి రజినీకాంత్ మాట్లాడుతూ 2022 సర్వే ప్రకారం 292 మిలియన్ల ప్రజలు ఈ మాదక ద్రవ్యాల బారిన పడ్డారని గత దశాబ్దం లో 20శాతం వినియోగం పెరిగి అత్యంత ప్రమాదకర స్థితికి చేరుకుందన్నారు.

వాటర్ ప్యూరిఫైడ్ బహూకరణ

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లీలావతి గిరిజన పాఠశాలకు వాటర్ ప్యూరిఫైడ్ ను హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ నేమాల వీర వెంకటేశ్వరరావు దంపతులు బహూకరించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ శుక్రవారం తెలిపారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని గంటకు 35 లీటర్ల సామర్థ్యం గల ప్యూరిఫైడ్ యంత్రాన్ని అందజేశారన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ముక్త్యాల గ్రామంలో గల కోహేన్స్ ఫార్మా కంపెనీలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపులో ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ రక్తదానం చేయడం ఒక గొప్ప సేవ, మన రక్తంతో ఎవరో ఒకరి ప్రాణాలు నిలబడతాయన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సంస్థకు చెందిన రవికుమార్, కోహెన్స్ ప్రతినిధులు సుబ్రహ్మణ్యం, మురళీధర్, సురేష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌పోర్ట్ రంగం కుదేలు: వైసిపి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శుక్రవారం కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన ఆటో ఫిట్నెస్ స్టేషన్స్ (ఎటిఎస్) నూతన విధానాన్ని రద్దు చేయాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. విలేకరులతో నాగేశ్వరరావు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గం మొత్తం మీద పదివేల వాహనాలు ఉంటే ఆ వాహనాలు ఫిట్నెస్ కోసం నున్న దాకా తీసుకెళ్లడం వల్ల ట్రాన్స్పోర్ట్ ఖర్చు మొత్తం సామాన్యుడిపై పెను భారం పడుతుంది. ఆటో పరిమితి 60 కిలోమీటర్ల వరకే పరిమితి ఉంటుందని, 60 కిలోమీటర్ల దాటి ఒక కిలోమీటర్ ఎక్కువ వెళ్లిన ఏదైనా ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ వాళ్లు ఒక్క రూపాయి కూడా చెల్లించరు అలాంటిది ఫిట్నెస్ కోసం 90 - 100 కిలోమీటర్లు ఉన్న విజయవాడ దగ్గర నున్న కి రమ్మంటాం ఎంతవరకు సమంజయం అన్నారు. ఎప్పటిలాగే జగ్గయ్యపేట పరిధిలో ఉన్న వాహనాన్ని జగ్గయ్యపేటలో నందిగామ పరిధిలో ఉన్న వాహనాలు నందిగామలో ఫిట్నెస్ స్టేషన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ మార్కెట్ యార్డు పరిశీలన

ప్రజాశక్తి - గుడివాడ : రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ మార్కెట్ యార్డులు పనిచేయాలని, అధికారులు ఆదాయం సమకూరే మార్గాలపై కూడా దృష్టిపెట్టాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశించారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలు, వారి అభ్యున్నతి లక్ష్యంగా నియోజక వర్గంలో ఉన్న రెండు మార్కెట్ యార్డులు పనిచేయా లన్నారు. యార్డు ప్రాంగణంలో ఖాళీగా ఉన్న స్థలంలో రైతు బజార్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. సమీపంలోని టిడ్కో, ఎన్టీఆర్ కాలనీలో వేలాదిమంది ప్రజలు నివసిస్తున్న దష్ట్యా రైతు బజార్ ఏర్పాటు చేస్తే వారికి ఎంతో ప్రయోజనం చేకూరు తుందన్నారు. నిరుపయోగంగా ఉన్న గోడౌన్లు, షెడ్లు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే కార్యక్రమాలకు అందించే అవకాశాలపై దష్టి పెడతామన్నారు. ఈ విధానాల ద్వారా ప్రజలకు మేలు జరగడంతో పాటుగా, యార్డ్‌కు ఆదాయం చేకూరి రైతులకు మరింత ప్రోత్సాహకాలు అందించే వెసులుబాటు కలుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటి చైర్మన్ చాట్రగడ్డ రవి, డైరెక్టర్ ఎండి రషీద్‌బేగ్, కార్యదర్శి సౌజన్య, నిత్యానందం, వ్యవసాయ శాఖ ఏడిఏ రమాదేవి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, కడియాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిళ్ళపాడు జడ్‌పిహెచ్ స్కూల్‌లో మాదకద్రవ్యాలు, పోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదుస్సును రూరల్ ఎస్ఐ ఎన్.చంటిబాబు నిర్వహించారు. శుక్రవారం ఆయన బిళ్ళపాడులోని జడ్‌పిహెచ్ స్కూల్ హెచ్‌ఎం బి.ఎస్ నాగేశ్వరరావుతో కలసి ఎస్ఐ ఎన్.చంటిబాబు చెడు అలవాట్లు, మాదకద్రవ్యాల వల్ల వచ్చే అనర్థాలను వివారించారు. అలాగే స్థానిక ఐటిఐ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ట్రాఫిక్, మత్తు పదార్థాలు, కాల్ మనీ తదితర అంశాలపై గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ.నాగరాజు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.

ఎన్‌సిసి విద్యార్థులకు క్రమశిక్షణపై అవగాహన

స్థానిక ఏకెటిపి బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి విద్యార్థులకు క్రమశిక్షణపై కమాండింగ్ అధికారి కల్నల్ బలేందర్ సింగ్ అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. నూతనంగా ఎన్‌సిసి విభాగంలో ఎన్రోల్మెంట్ అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎం.ప్రమీలరాణి, పాఠశాల అసోసియేట్ ఎన్‌సిసి 2వ అధికారి కె.అనురాధ, విద్యార్థులు ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఘనంగా ఎంఎల్ఎ వర్ల పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - పామర్రు : స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పుట్టినరోజు వేడుకలు పామర్రులో శుక్రవారం ఘనంగా జరిగాయి.పామర్రు నాలుగు రోడ్ల సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్ల అభిమానుల మధ్య కేకును కట్ చేశారు. అనంతరం జనసేన పార్టీ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ కార్యాలయంలోవర్ల కుమార్ రాజా దంపతులు కేక్ కట్ చేశారు. వారిని తాడిశెట్టి నరేష్ భారీ గజమాలతో సత్కరించారు. స్థానిక పాలసీతల కేంద్రం కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. కృష్ణా జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ వల్లూరుపల్లి గణేష్, మండల టిడిపి అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ ,పామర్రు పట్టణ టిడిపి అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం, పంచాయతీ సభ్యుడు మంతెన రామాంజనేయులు, సీనియర్ నేత మండపాక శంకర్ బాబు. పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి చాట్ల పెద రమేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పామర్రుల్లో జరిగిన పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పుట్టినరోజు వేడుకల్లో పమిడిముక్కల మండలం నుంచి పలువురు నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కపిలేశ్వర పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మేరుగ బాలాజీ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, నాదెండ్ల సుబ్రహ్మణ్యం, తాతినేని రమేష్, గంటా సురేష్, గురువిందపల్లి శ్రీనివాసరావు, మర్రివాడ గ్రామ సర్పంచ్ ఒంపుకడవల ఫ్రాన్సిస్,మైనేని ఇందిర, జక్క శ్రీనివాసరావు, గొల్లపల్లి సురేష్, రాజేంద్రప్రసాద్ మండల అధకారులు పాల్గొన్నారు. **పజాశక్తి-అవనిగడ్డ :** పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పుట్టినరోజు సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పార్టీ కార్యకర్తలు నాయకులకు మిఠాయిలు పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు గరికపాటి హరిబాబు, లుక్క శ్రీనివాసరావు, బచ్చు మురళి, యా సం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ఉయ్యూరు : గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి మూడవ శనివారం పారిశుధ్యం పై చర్యలు చేపట్టాలని పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ సూచించారు. మండలంలోని ముదునూరు గ్రామంలో శుక్రవారం ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు అధికారులతో కలిసి ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సంపద కలిగిన వారు తోటి గ్రామస్తులను ఆర్థిక అభివద్ధి చేసేందుకు తోడ్పడాలని కోరారు.సోలార్ ఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తద్వారా విద్యుత్ కొనుగోలు చేసే స్థాయి నుంచి ప్రభుత్వానికి ఆ విద్యుత్తు అమ్మేస్థాయికి గ్రామీణ ప్రజలు ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి త్వరలో నిధులు కేటాయిస్తామని, అలాగే కాటూరు, ముదునూరు రహదారికి 35 లక్షల వ్యయంతో మరమ్మత్తులు చేపట్టనున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సురేష్ కుమార్ ఎంపీడీవో జీఎస్సీ శేషగిరిరావు గ్రామీణ ఎస్సై సురేష్ బాబు గ్రామ సర్పంచ్ పలు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాలల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : రాష్ట్రంలోని బాలబాలికలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా శుక్రవారం మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఆర్బీఎస్కే కార్యక్రమ నిర్వహణలో జిల్లా కార్యక్రమ నిర్వహణాధికారి డా. హిమబిందు ఆధ్వర్యంలో నవజాత శిశువుల నుండి 18 సంవత్సరాల లోపు వయసు గల బాలబాలికలలో పుట్టుకతో వచ్చే వ్యాధులు, శారీరక మానసిక ఎదుగుదలలో లోపాలపై తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల వైద్య నిపుణులు డా. చాందినీ మాట్లాడుతూ పిల్లలలో పుట్టుకతో వచ్చే వ్యాదులను, శారీరక మానసిక ఎదుగుదల లోపాలను ప్రారంభంలోనే గుర్తించడం వలన తగిన వైద్య చికిత్సను అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దవచ్చని తెలియజేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. హారిక మాట్లాడుతూ ప్రాథమిక వైద్యశాలలో ఇటువంటి లోపాలను గుర్తించిన పిల్లలను ఫిజియో థెరపీలు, మెరుగైన వైద్యం కోసం మచిలీపట్నం సర్వజనా సుపత్రిలోగల ఆర్బీఎస్కే కేంద్రానికి పంపాలని సూచించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. దీప్తి, డా. శ్రీజ , జిల్లా ప్రాథమిక వైద్యశాలల వైద్యులు పాల్గొన్నారు.

తూముల ఏర్పాటు

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలం వి.కొత్తపాలెం గ్రామంలో కల్వర్ట్ సమస్య పరిష్కారమైంది. గ్రామంలోని నాలుగో నెంబర్ పంటకాలువపై గతంలో నిర్మించిన శ్లాబ్ కల్వర్ట్ శ్లాబ్ ఇటీవల కూలిపోయింది. దీంతో కాలువ అవతల ఉన్న దాదాపు వందకు పైగా ఎకరాల సాగుభూమికి రాకపోకలకు అంతరాయం కలిగింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభించేందుకు తమకు ఎదురైన ఇబ్బందిని రైతులు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ దష్టికి తీసుకెళ్లారు. వెంకట్రామ్ తక్షణమే స్పందించి తూములు ఇవ్వటంతో వీ.కొత్తపాలెం నీటి సంఘ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర పర్యవేక్షణలో తూములు ఏర్పాటు చేసి, సాగునీటి సరఫరాకు, రైతుల రాకపోకలకు అనువుగా తాత్కాలిక మార్గం ఏర్పాటు చేశారు. భూపతి అశోక్, సనకా వెంకటేశ్వరరావు, బచ్చు వెంకటేశ్వరరావు, సనకా శ్రీరాములు, సనకా శ్రీను, స్థానిక రైతులు పాల్గొన్నారు.

పొలాల్లో విద్యుత్ టవర్ల నిర్మాణం ఆపాలి

ప్రజాశక్తి-నందివాడ : మండలంలోని జనార్ధనపురం గ్రామంలో కొంతమంది రైతులకు చెందిన పంట పొలాలలో ఏపీ ట్రాన్స్కో డిపార్ట్మెంట్‌కి చెందిన అధికారులు హై టెన్షన్ లైన్లు వెళ్లే టవర్లను అనధికారకంగా తమ అనుమతి లేకుండా నిర్మిస్తున్నారని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా

కొండపల్లి కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 2023 ఏప్రిల్ 12న గ్రామంలో గ్రామ సభ నిర్వహించి మీ పొలాలలో నుండి హై టెన్షన్ లైన్లు వెళుతున్నాయని, దాని నిమిత్తం టవర్లు నిర్మించాల్సి వస్తుందని, దీనిపై మీ అభిప్రాయం ఏమిటని రైతుల అభిప్రాయాలు తీసుకున్నారని అన్నారు. దానిపై గ్రామ రైతులు అభ్యంతరం తెలుపగా మళ్లీ 2023 అక్టోబర్ 26న గ్రామసభ నిర్వహించారని అప్పుడు కూడా తమ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోలేదని రైతులు తెలిపారు. దీనిపై గ్రామ రైతులు హైకోర్టును ఆశ్రయించగా 2024 మార్చి 15న విజయవాడ లోని విద్యుత్ సౌదలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారని, టవర్ల ఏర్పాటు పై రైతులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఈ విషయం కోర్టు పరిధిలో ఉండటంతో మీకు సమాధానం చెప్పనవసరం లేదని కోర్టు వారికి తెలియజేస్తామని విద్యుత్ సౌద అధికారులు తెలిపారని రైతులు తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ను కలిసి ట్రాన్స్కో అధికారులు ఏర్పాటు చేస్తున్న టవర్ల గురించి తాము నష్టపోతున్న విషయం గురించి వివరించామని తెలిపారు. ఈ టవర్ల నిర్మాణానికి పర్యావరణ అనుమతులు గాని, మైనింగ్ అనుమతులు గాని, అదేవిధంగా జాతీయ రహదారి మీదుగా లైన్ వెళ్లాలంటే నేషనల్ హైవే అథారిటీ వారి అనుమతులు కూడా తీసుకోవాలని కానీ ఎటువంటి అనుమతులు లేకుండా వారు దౌర్జన్యంగా పోలీస్ పికెట్ ఏర్పాటుచేసి తమను భయపెట్టి పొలంలోకి రానీకుండా వస్తే అరెస్టు చేస్తామంటూ భయపెట్టి పోలీస్ పహారా నీడలో టవర్ల నిర్మాణం ఏర్పాటు చేస్తున్నారని రైతులు తెలిపారు. కొండపల్లి కుమార్ రెడ్డి, గాదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నీలం మురళీకష్ణ రెడ్డి, పల్లారెడ్డి వసంత్, బోనం వెంకటేష్ పాల్గొన్నారు.

వసతి సముదాయం ప్రారంభం

ప్రజాశక్తి-మోపిదేవి : సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కోనేరు పక్కన నూతనంగా నిర్మించిన లక్ష్య కార్తికేయ శ్రీవల్లి భక్తులు వసతి సముదాయాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు వెంకట్రామ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అతి తక్కువ ఖర్చుతో స్టార్ హెూటల్‌లో లభించే వసతులను మోపిదేవిలో అందిస్తున్న శ్రీవల్లి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధన్ రావు, మోపిదేవి మాజీ సర్పంచ్ సిడిసి చైర్మన్ రావి నాగేశ్వరరావు, మోపిదేవి మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి కూటమిపార్టీల నాయకులు కోసూరు శివాజీ, యడ్లపల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

నాట్య ప్రాయోగిక పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ : పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాపీఠం, కూచిపూడిలో రెండు రోజులపాటు జరిగే నాట్య ప్రాయోగిక పరీక్షలు శుక్రవారం ప్రారంభమైయ్యాయి. మొదటిరోజు జరిగే సర్టిఫికెట్ కోర్స్ ఆఫ్ కూచిపూడి డాన్స్ ప్రాయోగిక పరీక్షకు మొత్తం 35 మందికిగాను 29 మంది హాజరయ్యారు. ఈ పరీక్షలకు పరీక్షా అధికారిగా సుధీర్ రావు వ్యవహరించారు. నట్టువాంగం పై డాక్టర్ చింతా రవి బాలకష్ణ, మదంగంపై పసుమర్తి హరినాథ శాస్త్రి సహకరించారు.

నిధుల మంజూరుపై హర్షం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు-కేసరపల్లి ప్రధాన రహదారిపై ఉప్పులూరు రైల్వే గేటు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ చొరవతో సాకారం అయ్యిందని కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ సేవారత్న అవార్డు గ్రహీత యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. శుక్రవారం ఆయన ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉప్పులూరు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకతపై ఎంఎల్ఎ బోడే ప్రసాద్ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన నిదులపై రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరినట్లు తెలిపారు. ఉప్పులూరు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం నిమిత్తం తాజాగా రైల్వే శాఖ రూ.64.41 కోట్లు మంజూరు చేయడంతో ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలోనే మొదలుకానున్నాయని అన్నారు.

ఉత్సాహంగా తెలుగు తల్లి జైత్రయాత్ర

ప్రజాశక్తి-అవనిగడ్డ : కేరళ రాష్ట్రంలోని క్యూస్షన్ నగరంలో రాష్ట్రేతర తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో తెలుగు భాష అభిమానులు నిర్వహించిన జైత్రయాత్ర ఉత్సాహంగా జరిగిందని శుక్రవారం సాయంత్రం ఉమ్మడి రాష్ట్ర అధికార భాష సంఘం మాజీ చైర్మన్, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. ఈ చరిత్ర యాత్రకు ముఖ్య అతిథిగా పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాకు సమాచారం అందజేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి తెలుగు భాషా అభిమాన సంఘాల ప్రతినిధులు తరలివచ్చి ఈ చరిత్ర యాత్రలో పాల్గొన్నారన్నారు. రాష్ట్రేతర తెలుగు భాష సంఘాల ప్రతినిధులు మా తెలుగు తల్లి మల్లెపూదండ దేశభాషలందు తెలుగు లెస్స అనే నినాదాలతో కూడిన కండవాలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచినట్లు తెలిపారు.

ఎఎన్‌ఎం అండ్ వివిఆర్‌ఎస్‌ఆర్ స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గద్దె అనురాధ అన్నారు. స్థానిక ఏ ఏఎన్‌ఎం అండ్ వి.వి.ఆర్ .ఎస్.ఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పాఠశాల వ్యవస్థాపకులైన అడుసుమిల్లి అశ్వర్ధ నారాయణమూర్తి, వల్లూరుపల్లి వెంకట రామాశేషాద్రిరావు చిత్రపటాలకు పుష్పాం జలి ఘటించి, జ్యోతి ప్రజ్వలన చేసి వారివురూ విద్యాభివద్ధికి చేసిన కృషిని వక్తలు వివరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గద్దె అనూరాధ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఎఎన్‌ఎమ్‌అండ్ వి.వి ఆర్.ఎస్. ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కొడాలి వెంకటకృష్ణరావు, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరీ రవికుమార్ ,ప్రిన్సిపల్ వి. ఎ. కుంజుమన్, డైరెక్టర్ ఎన్. శ్రీనివాస్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ సత్య బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్లను ప్రభావితం చేసే రుగ్మతగా థైరాయిడ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : థైరాయిడ్ అనగానే జుట్టు రాలడం, శరీర బరువుకు సంబంధించిన సమస్యలు, శక్తి స్థాయిలు, హార్మోన్‌ల అసమతుల్యత లాంటి ప్రభావాలు మాత్రమే మనకు తెలుసు అని, ఈ వ్యాధి కంటిని కూడా ప్రభావితం చేస్తుందని ఎల్ వీపీఈఐ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఎం.సంజన అన్నారు. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడి వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో శుక్రవారంజరిగిన ఒక అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ థైరాయిడ్ కంటి వ్యాధి అనేది థైరాయిడ్ గ్రంథులు సరిగ్గా పనిచేయని వారిలో కనిపించే ఒక రుగ్మత అని, దీని కారణంగా కళ్ళ రూపంలోనూ, పనితీరులోనూ పెద్దగా మార్పులు రావచ్చు అన్నారు. హైపర్ థైరాయిడిజం (ఓవర్ యాక్టివ్ థైరాయిడ్) ఉన్నవారిలో ఇది సర్వసాధారణం అని అన్నారు. థైరాయిడ్ స్థాయిలు పూర్తిగా సాధారణంగా ఉన్నప్పుడు కూడా ఇది సంభవించే అవకాశం ఉందన్నారు. థైరాయిడ్ కంటి వ్యాధిలో, శరీర రోగనిరోధక వ్యవస్థ పక్కదారి పట్టి కళ్ళ చుట్టూ ఉన్న కొవ్వు మరియు కండరాలపై ప్రభావం చూపి, అవి ఉబ్బేలా చేస్తుందన్నారు. దీని ఫలితంగా కళ్ళు ఉబ్బినట్టుగా లేదా పొడుచుకు వచ్చినట్టుగా కనిపించడం (పెద్ద కళ్ళు అని పొరపాటు పడేంతగా) కనురెప్పల ఉపసంహరణ (కళ్ళు వెడల్పుగా తెరుచుకుని ఉండి, తెల్లటి భాగం అధికంగా కనిపించడం) కళ్ళు పూర్తిగా మూసుకోవడంలో ఇబ్బంది కలగడం వంటివి ఉంటాయన్నారు. కంటిలో అసాధారణ మార్పులు గమనిస్తే ముందుగానే వైద్య సహాయం తీసుకోవాలన్నారు.

తిరువూరుకు రెండో అదనపు కోర్టు మంజూరు

ప్రజాశక్తి - తిరువూరు : ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి తిరువూరు కోర్టుకు మరొక కోర్టు మంజూరైనట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల వెంకటరెడ్డి తెలిపారు. ఇప్పటికే అదనపు న్యాయమూర్తితో కలిపి ఇద్దరు న్యాయమూర్తులు ఉన్నప్పటికీ పెరిగిన కేసుల రీత్యా న్యాయశాఖ రెండో అదనపు కోర్టు మంజూరు చేసినట్లు చెప్పారు. గతంలో ఫస్ట్‌ఫ్లోర్‌లో నిర్వహించిన కోర్టు హాల్‌ను అద నపు కోర్టుకు కేటాయించామని, దానిలో ప్రస్తు తం నడుస్తున్న ఆఫీసు కార్యాలయాన్ని కింద ఉన్న బార్ అసోసియేషన్ హాలోలోకి మార్చి బయట ఉన్న కక్షిదారుల షెడ్‌ను బార్ అసోసి యేషన్‌హాల్‌కు కేటాయించినట్లు వెంకటరెడ్డి తెలిపారు.

30న ప్రభుత్వ కళాశాలలో ఉద్యోగ మేళా

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి (ఎపిఎస్-ఎస్‌డిసి) జిల్లా ఉపాధి కల్పన శాఖ, డిఆర్‌డిఎ సీడాప్ సంయుక్తంగా జూన్ 30న 'జాబ్ మేళా' నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం. రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నందిగామ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ (పాత బై పాస్ రోడ్, తిరుమల గ్యాస్ కంపెనీ ప్రక్కన)లో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ , పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 18 నుండి 35 సంవత్సరముల లోపు మహిళలు మాత్రమే అర్హులు అని తెలిపారు. ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ.10వేల నుండి రూ.30వేల వరకు వేతనంతో పాటు ఇతర సౌకర్యాలు పొందొచ్చన్నారు. ఇంటర్వ్యూకు హాజరు కాదలిచిన వారు ముందుగా https://naipunyam.ap.gov.in/user లింక్‌లో తమ పూర్తి వివరాలతో నమోదు చేసుకొని సదరు మేళాకు బయో డేటా, ఆధార్ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు చరణ్ (8919951682)ను సంప్రదించాలని తెలిపారు.

కూలిన ప్రహరీ

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పశ్చిమ నియోజకవర్గం కబేలా సెంటర్ సమీపంలో 46వ డివిజన్ రామరాజ్యం నగర్ లోని కొండ ప్రాంతంలో ఇంటి ప్రహరీ గోడ కూలింది. గోడతో పాటు కొండ మట్టి పెళుసులు కింద ఉన్న ఓ భవనంపై పడటంతో అది పూర్తిగా దెబ్బతింది. ప్రమాదం జరిగిన సమయంలో జనం లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. వర్షాకాలం వచ్చిందంటే కొండ ప్రాంత ప్రజలు ప్రాణాలను అరచేతిలో పట్టుకొని బ్రతకాల్సి వస్తుందని వాపో తున్నారు. రామ రాజ్యం నగర్ కొండ ప్రాంతంలో రిటైనింగ్ వాల్ నిర్మించాలని వివిధ రూపాలలో నిరసనలు తెలియ జేసిన ప్రభుత్వాలు మారుతున్నయే గాని పాలకులు పట్టించు కోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కొండ ప్రాంతంలో పటిష్ఠ చర్యలు చేపట్టాలి

కొండ ప్రాంతంలో ప్రమాదాలు సంభవించకుండా పటిష్టవంతమైన చర్యలు చేపట్టాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం 46వ డివిజన్ రామరాజ్య నగర్ లో కొండ ప్రాంతంలోని ఇంటి చర్యలు విరిగిపడి బాబురావు అనే వ్యక్తి ఇంటిపై పడటంతో. వెల్డింగ్ స్లాబ్, కొంత ఇంటి బిల్డింగు ధ్వంసం అయింది, బిల్డింగ్ కింద ఉన్న స్కూటర్, వాషింగ్ మిషన్, మరి ఇతర వస్తువులుపై విరిగిపడిన చర్యలు పడటంతో పూర్తిగా ధ్వంసం అయ్యాయి, సంఘటనా స్థలాన్ని సందర్శించిన కోటేశ్వరరావు తహాశీల్దార్, ఇతర అధికారులకు ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించాలని తెలిపారు. సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార దుర్గం, స్థానిక పార్టీ నాయకులు ఎర్ర సాని జోసెఫ్ తదితరులు ఉన్నారు.

వాటర్ ట్యాంక్‌లు శుభ్రం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : వర్షాకాలం కావున రెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేసి ప్రజలకు మంచినీరు అందించడం జరుగుతుందని ఎంపిడిఓ రమణ తెలిపారు. రెడ్డిగూడెం జడ్పీ హైస్కూల్ దగ్గర ఉన్న ఓహెచ్‌ఆర్ ట్యాంకునకు మెట్లు సరిగా లేకపోవడం వల్ల టాటా ట్రస్ట్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఇన్స్యోరినేషన్ సిస్టం ద్వారా క్లోరినేషన్ బిళ్ళలతో క్లోరినేషన్ చేసి ప్రజలకు మంచినీటి సరఫరా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ వర్కింగ్ ఇన్స్పెక్టర్ రమేష్, పంచాయతీ కార్యదర్శి రామారావు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పలు క్రీడాభివృద్ధి పనులకు శాప్ బోర్డు ఆమోదం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నూతనంగా నియమితులైన శాప్ డైరెక్టర్లతో శాప్ ఛైర్మన్ రవినాయుడు అధ్యక్షతన శాప్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాలులో శుక్రవారం తొలి సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జరిగిన 84వ బోర్డు సమావేశంలో ఎండీ పీఎస్.గిరీషాతోపాటు బోర్డు సభ్యులు పాల్గొని క్రీడాభివృద్ధిలో భాగంగా పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. ఎస్సీ నియోజకవర్గాలైన బంగారుపాలెం, గూడూరు, అమలాపురంలో క్రీడావికాస కేంద్రాల నిర్మాణాలకు బోర్డు ఆమోదించింది. పెండింగ్‌లో ఉన్న 51 మంది కాంటినిజెంట్ సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు బోర్డు సభ్యులు ఆమోదం తెలిపారు. ఔట్ సోర్సింగ్‌లో 15 మంది కోచ్‌లను నియమించేందుకు నిర్ణయం తీసుకున్నారు. క్రీడాకారుల అభివృద్ధి కోసం స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఫండ్ ట్రస్ట్ ఏర్పాటుకు ప్రతిపాదించారు. జిల్లాల్లో కేవీకేలు, ప్లే ఫీల్డుల అభివృద్ధికి థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారా కట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 110మంది కోచ్ లను నియమించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదించాలని శాప్ బోర్డు నిర్ణయించింది. దేశంలోనే తొలిసారి రాత పరీక్ష లేకుండా మెగా డీఎస్సీలో 421 పోస్టులను క్రీడాకారులకు కేటాయించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్, కేబినెట్‌కు శాప్ బోర్డు తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు కొవ్వాసు జగదీశ్వరి, ఇ.రజినీ, పేరం రవీంద్రనాథ్, పీబీవీఎస్ఎన్.రాజు, ఎస్.సంతోష్ కుమార్, బొమ్మినేని శివ, ఎ.రమణారావు, ఎండీ రమేష్ కుమార్ పాల్గొన్నారు.

నగరంలో కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యూయలరీ

కిస్నా డైమండ్ గోల్డ్ జ్యుయలరీని ప్రారంభిస్తున్న పరాగ్వె

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ షోరూం బందరు రోడ్డు సిద్ధార్థ నగర్ లో తమ ఎక్స్ క్లూజివ్ షోరూమ్ ఘనంగా ప్రారంభించినట్లు సంస్థ డైరెక్టర్ పరాగ్వె షా తెలిపారు. ఎం.జి. రోడ్డులోని సంస్థ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ వివరాలు తెలిపారు. కిస్నా తమ వజ్రాభరణాల మేకింగ్ ఛార్జీలపై 100 శాతం వరకు తగ్గింపు బంగారు ఆభరణాల మేకింగ్ చార్జీలపై 25 శాతం వరకు తగ్గింపును అందిస్తుందన్నారు. వీటితో పాటు ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులపై అదనంగా 5 శాతం తక్షణ తగ్గింపును కూడా అందిస్తోందని తెలిపారు. హరికృష్ణ గ్రూప్ వ్యవస్థాపకులు అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ దోలాకియా మాట్లాడుతూ 'దక్షిణ భారతదేశంలో అధిక అవకాశాలు కలిగిన మార్కెట్లలో విజయవాడ ఒకటన్నారు. ఈ షోరూమ్ మా వాణిజ్య కార్యకలాపాలను మరింత విస్తృతం చేయనుందని, అదే సమయంలో ప్రాంతీయ కేంద్రీకృత, వినియోగదారుల-ఆధారిత విధానం ద్వారా వ్యాపార అవకాశాలను తెరుస్తోందని తెలిపారు. ఇది మా లక్ష్యమైన 'హర్ ఫర్ కిస్నా'కు అనుగుణంగా ఉంటుందన్నారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆభరణాల బ్రాండ్‌గా ఉండాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. వజ్రాల ఆభరణాలను సొంతం చేసుకోవాలనే ప్రతి మహిళ కలను నిజం చేస్తున్నామని అన్నారు. కిస్నా డైరెక్టర్ పరాగ్‌షా, ఫ్రాంచైజ్ భాగస్వాములు శ్రీజి సుధాకర్ అండ్ బి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 'కిస్నా విశ్వసనీయ బ్రాండ్ కార్యకలాపాలు. స్థానిక మార్కెట్పై మా అవగాహనతో ఈ షోరూమ్ ఆభరణాల వాణిజ్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉందన్నారు. సంప్రదాయం ఆధునిక శైలి రెండింటినీ ప్రతిబింబించే ఉత్పత్తులను అందిస్తుందన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వడం పట్ల కిస్నా నిబద్ధతకు అనుగుణంగా, బ్రాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని, నిరుపేదలకు ఆహార పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించిందని తెలిపారు.

ఆణిముత్యాలుగా తీర్చిదిద్దటమే వెంకటేశ్వర హైస్కూల్ లక్ష్యం

ప్రజాశక్తి - వత్సవాయి : ఆణిముత్యాలుగా తీర్చిదిద్దటమే వెంకటేశ్వర హైస్కూల్ లక్ష్యం అని సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ సామినేని ఉమా, డైరెక్టర్ అండ్ ప్రిన్సి పాల్ నెల్లూరు రవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో విద్యార్థుల్ని ఆణిముత్యాలుగా తీర్చిదిద్దటమే మా లక్ష్యాన్ని అన్నారు 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో వెంకటేశ్వర హై స్కూల్ విజయభేరి మోగిందని అన్నారు. మండల స్థాయిలో వరుసగా ర్యాంకులు సాధించినవెంకటేశ్వర హై స్కూల్ అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి తక్కువ ఫీజుతో విద్యార్థులకు విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ఫలితాలు సాధిస్తున్నారని వివరించారు పరీక్ష ఏదైనా ఫలితాలు సాధించడంలో తమ పాఠశాల ముందుకు పయనిస్తుందని తెలిపారు. ఎల్కేజీ, యూకేజీ, నర్సరీ, నుండి విద్యాబోధన తమ పాఠశాలలో అందుబాటులో ఉందని అన్నారు ఒకటి నుంచి వరకు ఇంగ్లీష్ మీడియం తో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ కూడా ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఐఐటి ఫౌండేషన్ లో ప్రతి సంవత్సరం శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. తమ విద్యార్థులు 575 మార్కులు సాధించారన్నారు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు ఐజిఎన్ఐఎస్ ప్రోగ్రాములు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాచినేని పాలెం, తాళ్లూరు, కాకరవాయి, ఖమ్మంపాడు, కొత్త వేమవరం, పాత వేమవరం, వేముల నర్వ, ఆలూరుపాడు, లింగాల, పోచవరం, పోలంపల్లి, పివి గూడెం, డబ్బాకుపల్లి తదితర దూర ప్రాంతాల నుండి వస్తున్నవారికి బస్సు సౌకర్యం కూడా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. లైబ్రరీ సౌకర్యం కంప్యూటర్ ల్యాబ్ వాటర్ విశాలమైన తరగతి గదులు, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో వెంకటేశ్వర హైస్కూల్లో విద్యాబోధన కొనసాగిస్తున్నామని అన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.